Follow: @ANNTELUGU
26-02-2026
ANN తెలుగు
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 59 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ఆయా షేర్
### పేగులు తీసి మెడల వేసి ఆడుతం బిడ్డ
### వైరల్ గా నాని పారడైజ్ సాంగ్
### రేవంత్ రెడ్డి పొలిటికల్ డైలాగ్ ల రిఫరెన్స్

**మహా:** ఒక్కొక్కన్ని పండబెట్టి తొక్కి పేగులు తీసి మెడలవేస్కొని ఊరేగుతం బిడ్డ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను చిరాకుపరిచే, ఆటంకాలు కలిగించే రాజకీయ ప్రత్యర్థులను బహిరంగంగా హెచ్చరించిన డైలాగ్ లు తెలుగురాష్ట్రాల్లో వైరల్ గా మారగా, ఇపుడు అవి ఓ భారీ సినిమాలో హీరోయిజాన్ని ఎలివేట్ చేసే సాంగ్ లో వాడారు. నాని హీరోగా తెలంగాణ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందే పారడైజ్ లో పేగులుతీసి మెడల వేసి ఆడుతం బిడ్డ.. ఆడుతం బిడ్డా అంటూ నాని సిగ్నేచర్ స్టెప్స్ తో ఈ పాట పాడగా, సోషల్ మీడియాలో ఇది వైరల్ గా మారింది. మెట్టుమెట్టు ఎక్కుతరా ఆయా షేర్.. కూడా రేవంత్ రెడ్డి వాడే తొక్కుకుంట వచ్చిన నుండే రిఫరెన్స్ గా తీసుకున్నారన్న చర్చ ఉంది. సాంగ్ లో హీరోయిజాన్ని ఎలివేట్ చేసేందుకు సీఎం రేవంత్ పలు సందర్భాల్లో చేసిన రాజకీయ ప్రసంగాల్లోని పవర్ ఫుల్ డైలాగ్లను రచయిత వాడినట్లు కనబడుతోంది. నీ అయ్య జాగీరా.. మావోడు వచ్చిండ్రా అంటూ రేవంత్ అభిమానులు సాంగ్ లో డైలాగ్ లు తీసుకుని కేసీఆర్ కు, బీఆర్ఎస్ కు ట్యాగ్ చేస్తున్నారు. మరోవైపు ఈ పాటను ఆయా షేర్ అంటూ రేవంత్ వీడియోలతో చేసి అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు కూడా పలు వీడియోలు తయారుచేసి షేర్ చేస్తున్నారు.

టాప్ న్యూస్



**నేను లేకుంటే పాక్ ప్రధాని ఎప్పుడో చనిపోయేవాడు**
- ట్రంప్ షాకింగ్ కామెంట్స్

02



**ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని.. ఫిక్స్**
- ఏపీ అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

02



**యూట్యూబర్ అన్వేష్ కు బిగ్ షాక్**
- లుక్ అవుట్ నోటీసులు జారీ
- ఛానళ్ళ మూసేయాలని పోలీసుల లేఖ

02



## మీడియా అకాడమీ చైర్మన్‌గా కె.శ్రీనివాస్ రెడ్డి
### మరో రెండేళ్లు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు..

**హైదరాబాద్, మహా :** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా కె. శ్రీనివాస్ రెడ్డి పదవీ కాలాన్ని మరో రెండేళ్ళు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రెండోసారి నియమితులైన కే శ్రీనివాస్ రెడ్డిని టి యూడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్ జిల్లా తరపున రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, హెచ్ యుజె అధ్యక్షుడు శిగా శంకర్ లు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## రెవెన్యూ శాఖలో భారీ బదిలీలు
- 16 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్థానచలనం
- ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా మెదక్ డీఆర్వో భుజంగరావు

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో 16 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. వెయింటింగ్‌లో ఉన్న అదనపు కలెక్టర్ జి. పద్మజారాణిని గద్వాల జిల్లా డీఆర్వోగా, మేడ్చల్ డీఆర్వో హరిప్రియను మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్‌గా, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ కె.వెంకారెడ్డిని భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా, మెదక్ డీఆర్వో డి.భుజంగరావు ను ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా, సీసీఎల్ఏ అసిస్టెంట్ సెక్రటరీ వి.లచ్చిరెడ్డిని సికింద్రాబాద్ ఎస్టేట్ మిగతా 2లో




# కేసీఆర్ అప్పులు రేవంత్ తిప్పలు

### కాళేశ్వరం అప్పుల్లో
### రూ.47వేల కోట్లు తీర్చిన కాంగ్రెస్ సర్కార్
### రెండేళ్ళలోనే తగ్గిన భారీ రుణభారం
### తప్పనిసరిగా అప్పులు తీర్చేలా ఫిక్స్ చేసిన కేసీఆర్

**హైదరాబాద్, మహా :**

కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత కేసీఆర్ ప్రభుత్వం భారీగా అప్పులు చేయగా, ఇపుడు అప్పులు తీర్చి రుణభారం తీర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి సర్కార్ పడింది. దొరికినకాడల్లా.. అత్యధిక వడ్డీలకు గత ప్రభుత్వం అప్పులు తెచ్చి కాళేశ్వరంతో పాటు పలు పనులు చేపట్టగా, తప్పనిసరిగా వాయిదాల పద్దతిలో తీర్చాల్సిన బాధ్యత ఈ సర్కారుపై పడింది. బీఆర్ఎస్ హయాంలో 202023 మధ్య కాలంలో నాలుగేళ్లలో రూ. 25,803 కోట్ల మేర రుణాలను తిరిగి చెల్లిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండేండ్లలోనే రూ. 46,962 కోట్లను చెల్లించింది. మొత్తంగా ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టు మిగతా 2లో




| జనవరి నెలలో కట్టిన వడ్డీ : (కోట్ల రూ.లలో) | |
|---|---|
| పంజాబ్ బ్యాంక్‌కు | 77.69 |
| యూనియన్ బ్యాంక్‌కు | 51.24 |
| బరోడా బ్యాంక్‌కు | 15.00 |
| పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు | 273.41 |

## త్యాగాలతోనే భారత్ ఇజ్రాయిల్ బంధం
### ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు
### ఇజ్రాయిల్ పార్లమెంట్ లో ప్రసంగించిన తొలి ప్రధానిగా రికార్డు



**మహా:** ఉగ్రవాదానికి తాము పూర్తి వ్యతిరేకమని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన ఆయన.. ఆ పార్లమెంటులో గురువారం ప్రసంగించారు. ఈ సందర్భంగా తీవ్రవాదంపై పోరులో తమ మద్దతు పూర్తిగా ఉంటుందని ఇజ్రాయెల్‌కు మోదీ హామీ ఇచ్చారు. అక్టోబరు 7, 2023లో హమాస్ మారణహోమాన్ని.. ముంబయి ఉగ్రదాడులకు పోలికలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా భారత్ ఇజ్రాయెల్‌ను అధికారికంగా గుర్తించిన రోజే తాను జన్మించానని మోదీ చెప్పారు. ఇజ్రాయెల్ పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అపూర్వ స్వాగతం లభించింది. ఆ దేశానికి చేరుకున్న మోదీకి.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలూ ఇజ్రాయెల్ పార్లమెంట్ కెనెస్సెట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. భారత్ ఉగ్రవాదానికి పూర్తి వ్యతిరేకమని, అనేక దశాబ్దాలుగా ఈ సమస్యతో తాము ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్‌కు భారత్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించిన మొట్టమొదటి భారత ప్రధానిని తానే కావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. రెండోసారి ఇజ్రాయెల్‌కు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రధాని పర్యటనకు ముందు ఇజ్రాయెల్ ప్రధాని షడ్భుజి కూటమిని భారత్‌తో కలిసి ఏర్పాటుచేయనున్నట్టు ప్రకటించారు.

## నేపాల్‌లో గణపతి
### త్వరలోనే తెలంగాణకు
### కదలలేని స్థితిలో మావోయిస్టు దిగ్గజం

**మహా:** మావోయిస్టు పార్టీ టాప్ మోస్ట్ లీడర్ ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతిని పట్టుకుంటే మొత్తం మావోయిస్టు పార్టీని భూస్థాపితం చేసినట్లవుతుందన్నది కేంద్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో, తెలంగాణ పోలీసులు ఆచూకి కనుగొన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ పోలీసుల సమక్షంలోనే అజ్ఞాతం వీడేందుకు ఆయన సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయం సమీపంలోని ఒక ఆశ్రమంలో ఉన్నట్లు వెల్లడైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసులు అక్కడికి చేరుకుని గణపతికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తీసుకున్నారు. ఇక లాంఛనంగా ఆయనను అదుపులోకి తీసుకుని తెలంగాణకు తరలించడమే మిగిఉందని తెలుస్తోంది. కేంద్ర బలగాల ముందు లొంగిపోయే ప్రసక్తేలేదని చెప్పినట్లు తెలుస్తోంది. ఆరోగ్య సమస్యల రీత్యా ఎక్కడికీ కదలలేని స్థితిలో ఉన్న ఆయనను త్వరలోనే తెలంగాణకు తీసుకొచ్చి లొంగుబాటు ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.



## పట్నం పాలిటిక్స్‌లో రోజుకో ట్విస్ట్
- మరో కౌన్సిలర్ పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు
- ఇప్పటికే బీఆర్ఎస్ కౌన్సిలర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు
- ఇప్పుడు కాంగ్రెస్ కౌన్సిలర్ పై ఫిర్యాదు

02

### హరీషా.. కవితా?
## మీ మద్దతు ఎవరికి?
### సిద్దిపేట ఓటర్లకు కాల్ పరీక్ష.. ముందస్తు అభిప్రాయ సేకరణలు




**సిద్దిపేట, మహా:** నమస్కారం.. రాబోయే ఎన్నికల్లో సిద్దిపేట ఎమ్మెల్యేగా శ్రీమతి కల్వకుంట్ల కవిత, హరీష్ రావు పోటీ చేస్తే...వీరిలో మీరు ఎవరికి మద్దతు ఇస్తారు. కల్వకుంట్ల కవిత అయితే 9 నొక్కండి, హరీష్ రావు అయితే 4 నొక్కండి, ఇద్దరికి కాదు అయితే 2 నొక్కండి... అంటూ కాల్స్ వస్తుండటం సిద్దిపేటలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. కవిత పోటీకి సిద్ధం అని చెప్పిన తర్వాతనే... సిద్దిపేటలోని ప్రజలకు కాల్ వస్తుండడంతో ప్రజల అభిప్రాయాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నట్టు కనబడుతోంది. హరీష్ రావు లాంటి రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ సాధించిన నాయకుడు, అత్యధిక సమయం నియోజకవర్గ ప్రజలకు వెచ్చించే నాయకుడిపై పోటీకి దిగాలంటే ఎంత కష్టపడాలో.. ఎంత వ్యూహరచనలో కవితకు తెలుసని ఆమె అనుచరులు అంటున్నారు. సిద్దిపేట కేసీఆర్ ఫ్యామిలీ సీటు కాగా, ముందు కేసీఆర్ హ్యాట్రిక్ ల మీద హ్యాట్రిక్ లు సాధించగా, తర్వాత హరీష్ ఆ రికార్డును మరింత విస్తరించి కేసీఆర్ పేరు నిలిపారు. ఇపుడు అదే ఫ్యామిలీకి చెందిన కవిత బరిలో నిలుస్తానని ప్రకటించడం, కవిత కూడా మొండిగా పోరాడే నేత కావడంతో సిద్దిపేట పాలిటిక్స్ భవిష్యత్తుల్లో మరింత హాట్ హాట్ గా మారే అవకాశాలు కనబడుతున్నాయి.



## రిలయన్స్ దిగ్గజం
- అనిల్ అంబానీకి బిగ్ షాక్
- రూ. 3,716 కోట్ల ఆస్తులను సీజ్ చేసిన ఈడీ
- సీబీఐ విచారణలోని అంశాల ఆధారంగా ఈడీ చర్యలు

**ముంబై, మహా :** మనీలాండరింగ్ విచారణలో భాగంగా ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) గట్టి చర్యలు చేపట్టింది. రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి చెందిన రూ. 3,716 కోట్ల విలువైన 17 అంతస్తుల ముంబై నివాసం అబోడ్ ను అధికారులు జప్తు చేసింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన బ్యాంక్ మోసం కేసులో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మిగతా 2లో

ANN
Scan here.
Step Forward. Get Recognized. Be Celebrated.

# కేసీఆర్ అప్పులు రేవంత్ తిప్పలు

(మొదటిపేజీ తరువాయి)

కోసం చేసిన అప్పుల్లో రూ. 72,766.16 కోట్ల భారం తగ్గింది. గడచిన రెండేళ్లలో ఆదాయం ఎక్కువగా పెరగకపోయినా, తప్పనిసరిగా తీర్చాల్సిన అప్పులు కావడంతో.. పాత అప్పుల్ని తీర్చడంపై ఫోకస్ పెట్టింది. ఫలితంగా వడ్డీ భారం కూడా తగ్గిందని అధికారవర్గాలు వివరిస్తున్నాయి.

**పాత అప్పులు తీర్చేందుకు కొత్త అప్పులు**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ పేరుతో ఎడాపెడా అప్పులు చేస్తున్నదని, రెండేండ్లలోనే లక్షన్నర కోట్ల రూపాయల అప్పు చేసిందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. కానీ రెండేండ్లలోనే కాళేశ్వరం అప్పుల్లో రూ. 46,962 కోట్ల మేర కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చేసింది. దీనికి కారణం గత ప్రభుత్వం ఎక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి ద్రవ్య సంస్థల నుంచి రుణాలను తీసుకోవడమే. ఆంధ్రాబ్యాంక్ (ఇప్పుడు యూనియన్ బ్యాంక్ గా మారింది.), పంజాబ్ నేషనల్ బ్యాంక్, నాబార్డ్ , పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ తదితర సంస్థల నుంచి గత ప్రభుత్వం సుమారు రూ. 84 వేల కోట్ల మేర రుణాన్ని తీసుకున్నది. అసలు తీర్చడం ద్వారా ప్రతి నెలా లేదా ప్రతీ త్రైమాసికానికి చెల్లించాల్సిన వడ్డీ భారం తగ్గుతుందన్నది ప్రస్తుత ప్రభుత్వ భావన.

**ఒక్క నెలలోనే రూ. 417.34 కోట్ల వడ్డీ పేమెంట్**

ఒకవైపు రుణ భారాన్ని తగ్గించుకుంటూనే మరోవైపు వడ్డీ భారాన్ని కూడా తగ్గించుకుంటున్నది రాష్ట్ర సర్కార్. ఒక్క నెలలోనే రూ. 417.34 కోట్ల మేర పాత అప్పులపై వడ్డీని చెల్లించింది. కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం ఎంతో శ్రద్ధతో నిర్మించినా మేడిగడ్డ వద్ద ఫిల్లర్లుకుంగడంతో 2023 చివరి నుంచి ప్రాజెక్టును వినియోగించడం లేదు. ఆ ప్రాజెక్టు, మూడు బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నా పాత అప్పులను చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. కొన్ని సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడినా పాత అప్పుల భారాన్ని తగ్గించుకోవాల్సి వస్తున్నది. అప్పులు చెల్లింపులకు సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు విడుదల చేశారు.

# ఐ-ప్యాక్‌తో అఖిలేష్

## అసెంబ్లీ గెలుపుకు వ్యూహం

**మహా:** భారత రాజకీయాల్లో కీలకమైన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2027 ప్రారంభంలో జరగనున్నాయి. కానీ, అప్పుడే ఆ రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలయింది. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో అధికారాన్ని కైవసం చేసుకునేందుకు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ భారీ స్కెచ్ వేశారు. వరుసగా రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా... దేశంలోనే అత్యంత విజయవంతమైన రాజకీయ వ్యూహకర్తల సంస్థ 'ఐప్యాక్' తో అఖిలేశ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ ఇచ్చిన సూచన మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అఖిలేశ్ యాదవ్ స్పష్టం చేశారు. ఐప్యాక్ వ్యూహాలతోనే బెంగాల్‌లో టీఎంసీ, తమిళనాడులో డీఎంకే విజయాలు సాధించిన నేపథ్యంలో, అదే ఫార్ములాను యూపీలోనూ వర్తింపజేయాలని ఆయన నిర్ణయించారు. పార్టీ ప్రచారాన్ని కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా జిల్లా, బూత్ స్థాయి వరకు బలంగా తీసుకువెళ్లే బాధ్యతను ఐప్యాక్‌కు అప్పగించారు.



# రిలయన్స్ దిగ్గజం

(మొదటిపేజీ తరువాయి)

ముంబైలోని పాలిహిల్ ప్రాంతంలోని 66 మీటర్ల ఎత్తు గల లగ్జరీ ప్రాపర్టీపై తాత్కాలికజప్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ కేసులో జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ దాదాపు రూ. 15,700 కోట్లకు చేరింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ ద్వారా జరిగిన ఆర్థిక అక్రమాలు, రుణాల మళ్లింపుపై జరుగుతున్న విస్తృత విచారణలో భాగంగా ఈ జప్తు జరిగింది. సీబీఐ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ విచారణ చేపట్టింది. అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు ప్రజా నిధుల మళ్లింపు, మోసం, లంచాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో భాగంగా ఇప్పటివరకు ముంబై, ఢిల్లీలలో 35కి పైగా ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. 50కి పైగా కంపెనీలకు సంబంధించిన లావాదేవీలను పరిశీలించారు. గ్రూపుకు చెందిన 25 మందికిపైగా వ్యక్తులను విచారించారు. 201719 మధ్య కాలంలో యెస్ బ్యాంక్ నుంచి సుమారు రూ. 3,000 కోట్ల రుణాలను మళ్లించడానికి అంబానీకి అనుబంధంగా ఉన్నకంపెనీలు ఒక వ్యవస్థీకృత పథకాన్ని రూపొందించినట్లు తెలుస్తోంది. నిధులను షెల్ కంపెనీల ద్వారా మళ్లించారా లేదా అనే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. సరైన వివరాలు తీసుకోకుండా రుణాలు మంజూరు చేయడం, అధికారిక ఆమోదానికి ముందే నిధులు విడుదల చేయడం వంటి అంశాలపై విచారణ జరుగుతోంది.

# పట్నం పాలిటిక్స్‌లో రోజుకో ట్విస్ట్

- మరో కౌన్సిలర్ పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు
- ఇప్పటికే బీఆర్ఎస్ కౌన్సిలర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు
- ఇప్పుడు కాంగ్రెస్ కౌన్సిలర్ పై ఫిర్యాదు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మహా:** పట్నం పాలిటిక్స్‌లో రోజుకో ట్విస్ట్ చోటుచేసుకుంటోంది. ఇబ్రహీంపట్నం 9వ వార్డు కౌన్సిలర్ పై ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన రవీందర్ రెడ్డి. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక మధ్యలోనే నిలిచిపోవడం, ఆకుల ఆకుల యాదగిరి కోర్టుకెళ్లడం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో నిబంధనల ఉల్లయించారని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 9వ వార్డులో అనూహ్య రాజకీయ మలుపులు తిరుగుతున్నాయి. మున్సిపాలిటీలో 9వ వార్డు నుంచి కౌన్సిలర్ గా విజయం సాధించిన రాఘవేందర్ రావుపై, బిజెపి అభ్యర్థి జక్క రవీందర్ రెడ్డి రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అనంతరెడ్డికి ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీలో గతంలో కాంట్రాక్టర్ పనులు చేసి లబ్ధి పొందిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి సదరు కౌన్సిలర్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే బీఆర్ఎస్ కౌన్సిలర్ల పై, తమ ప్రత్యర్థులు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, బుధవారం కాంగ్రెస్ కౌన్సిలర్ పై ఫిర్యాదు చేయడంతో, ఇబ్రహీంపట్నం రాజకీయాలు మరింత వాడి వేడిగా మారుతున్నాయి. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక పూర్తవకముందే, ఇరు పార్టీల కౌన్సిలర్ల పై ఫిర్యాదులు తలెత్తడంతో పరిస్థితి ఎంతవరకు దారి తీస్తుందో అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇలాంటి సమస్యల మధ్య చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఎలా ఉంటుందోనని ఆసక్తికరంగా ప్రజలు ఎదురు చూస్తున్నారు.



# యూట్యూబర్ అన్వేష్‌కు బిగ్ షాక్

- లుక్అవుట్ నోటీసులు జారీ
- ఛానళ్లు మూసేయాలని పోలీసుల లేఖ

**హైదరాబాద్, మహా:** ప్రపంచ యాత్రికుడిగా పేరు తెచ్చుకున్న యూట్యూబర్ అన్వేష్ కు మరో బిగ్‌షాక్ తగిలింది. పంజాగుట్ట పోలీసులు అతనిపై లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల నా అన్వేషణ అన్వేష్ అకౌంట్‌ను ఇన్‌స్టాగ్రామ్ బ్లాక్ చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత అతడు తనకు ఇంకా రెండు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానళ్లు ఉన్నాయని వీడియో విడుదల చేశారు. అసభ్యకరమైన పదజాలాన్ని వాడుతూ వీడియోను విడుదల చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పంజాగుట్ట పోలీసులు... అన్వేష్‌కు సంబంధించిన మరో ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌తో పాటు యూట్యూబ్ ఛానళ్లను మూసివేయాలని సంబంధిత సంస్థలకు లేఖలు రాయనున్నారు.

# కొబ్బరి పీచుతో టీ పొడి

## కెమికల్స్ కలిపి విక్రయం.. హైదరాబాద్‌లో వ్యక్తి అరెస్ట్



**హైదరాబాద్, మహా :** ఏపీలోని రాజమండ్రిలో కల్తీ పాల ఘటన అనంతరం తెలంగాణలో ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులు మరింత అలర్ట్ అయ్యారు. రాజమండ్రి ప్రాంతంలో కల్తీ పాల కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. తాజాగా హైదరాబాద్ నగరంలో కల్తీ టీ పొడి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొబ్బరి పీచు, ప్రమాదకర కెమికల్స్‌తో కల్తీ టీ పొడి తయారుచేస్తున్న వ్యక్తిని నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కమిషనర్ టాస్క్‌ఫోర్స్ బృందం మంగళవారం సనత్‌నగర్ పోలీసులతో కలిసి ఒక ఫ్యాక్టరీపై దాడులు చేసింది. ఫతేనగర్ ప్రాంతానికి చెందిన జగన్నాథ్ బిష్ణోయ్ అనే వ్యక్తి కొబ్బరి పీచుతో టీ పొడి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఎక్కువ లాభాల కోసం సింథటిక్ కెమికల్స్, కొబ్బరి పీచు ఉపయోగించి టీ పొడిని కల్తీ చేస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి కెమికల్ రంగు కలిపిన టీ పొడి 120 కిలోలు, సహజమైన టీ పొడి 30 కిలోలు, కొబ్బరి పీచు నుంచి వచ్చే కోకోపీట్ మిశ్రమం 138 కిలోలు, బెల్లం, ఇతర కెమికల్స్ స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆహార పదార్థాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా పాలు ఇతర ఆహార పదార్థాలపై నిరంతరం నిఘా పెడుతున్నట్లు ఐపీఎం, ఫుడ్ (హెల్త్) అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శివలీల వెల్లడించారు. ఆన్‌లైన్ పోర్టల్, హెల్ప్‌డెస్క్, ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులపై ఫుడ్‌సేఫ్టీ అధికారులు నిరంతరం తనిఖీలు చేసి శాంపిళ్లు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. వాటి వివరాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ వెబ్‌సైట్‌లో పొందుపర్చుతున్నామని తెలిపారు. ఆహార కల్తీకి పాల్పడితే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఆహార పదార్థాలు తయారు చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# రెవెన్యూ శాఖలో భారీ బదిలీలు



(మొదటిపేజీ తరువాయి)

ఆఫీసర్‌గా, గద్వాల హౌజింగ్ బోర్డు పీడీ టి.శ్రీనివాసరావును గద్వాల ఆర్డీవోగా, గద్వాల ఆర్డీవో ఎల్.అలివేలును గద్వాల హౌజింగ్ పీడీగా, సీసీఎల్ఏ అసిస్టెంట్ సెక్రటరీ పి.రామకృష్ణను నర్సాపూర్ ఆర్డీవోగా బదిలీ చేశారు. ఎల్లారెడ్డి ఆర్డీవో కె.పార్థసింహారెడ్డిని చేవెళ్ల ఆర్డీవోగా, నర్సాపూర్ ఆర్డీవో కె.మహిపాల్ రెడ్డిని శేరిలింగంపల్లి తహశీల్దార్‌గా, మెట్‌పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్‌ను ఖమ్మం ఆర్డీవోగా, ఖమ్మం ఆర్డీవో జి.నర్సింహారావును మెట్‌పల్లి ఆర్డీవోగా, వెయింటింగ్‌లో ఉన్న పి.మాధవి దేవిని నల్లగొండ స్పెషల్ కలెక్టర్ పీఏగా, డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ప్రభాకర్ రొద్దను ఎల్లారెడ్డి ఆర్డీవోగా, డిప్యూటీ కలెక్టర్ రవీందర్ రెడ్డి ఎడ్లను కుడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేశారు. సికింద్రాబాద్ ఎస్టేట్ ఆఫీసర్ వి.అరుణను ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ సెక్రటరీ డీఎస్ లోకేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఒడిశా మైనింగ్ శాఖలో అవినీతి అనకొండ

- రూ. 30 వేలు లంచం తీసుకుంటూ దొరికాడు
- సోదాలు చేస్తే ఓ మినీట్రక్కు పట్టేంత కట్టలు దొరికాయి



**భువనేశ్వర్, మహా :** ఒడిశా అవినీతి నిరోధక శాఖ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో భారీ నగదు పట్టుబడటం రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించింది. కటక్ మైనింగ్ సర్కిల్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న దేబబ్రత మొహంతి నివాసాలపై జరిగిన దాడుల్లో కోట్లాది రూపాయల అక్రమ సంపాదన వెలుగుచూసింది. కేవలం 30 వేల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ఈ అధికారి వెనుక ఇంతటి భారీ కుంభకోణం దాగి ఉందని అధికారులు సైతం ఊహించలేకపోయారు. ఒక కాంట్రాక్టరుకు సంబంధించిన ఫైళ్లను క్లియర్ చేసేందుకు దేబబ్రత మొహంతి రూ. 30 వేలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన విజిలెన్స్ బృందం, ఆయన కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా మెరుపు దాడి చేసి పట్టుకుంది. ఆ సమయంలో ఆయన ఆఫీసు డ్రాలో విజిలెన్స్ అధికారులకు అదనంగా రూ. 1.20 లక్షల నగదు లభించింది. దీంతో అనుమానం వచ్చిన అధికారులు వెంటనే ఆయన వ్యక్తిగత నివాసాలు, బంధువుల ఇళ్లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. భువనేశ్వర్‌లోని ఆయన విలాసవంతమైన ఫ్లాట్‌లో సోదాలు నిర్వహించిన అధికారులకు మైండ్ బ్లాక్ అయ్యే దృశ్యాలు కనిపించాయి. బీరువాలు, బ్యాగుల్లో కట్టల కొద్దీ నగదు గుట్టలుగా పడి ఉంది. గంటల తరబడి సాగిన లెక్కింపులో సుమారు రూ. 4.10 కోట్లకు పైగా నగదు తేలింది. ఒడిశా విజిలెన్స్ శాఖ చరిత్రలో ఒక ప్రభుత్వ అధికారి నుంచి పట్టుబడిన అత్యధిక నగదు సీజర్ ఇదే. నగదుతో పాటు సుమారు 130 గ్రాముల బంగారం, భువనేశ్వర్‌లోనే ఒక రెండంతస్తుల భవనం, మరికొన్ని స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం సమగ్ర విచారణ కొనసాగుతోంది. ఒక మైనింగ్ శాఖ అధికారి వద్ద ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకడం వెనుక పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ మాఫియా ప్రమేయం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దేబబ్రత మొహంతిని అరెస్ట్ చేసిన విజిలెన్స్ కోర్టులో హాజరుపరిచింది. ఈ ఉదంతం ఒడిశా అధికార వర్గాల్లో తీవ్ర కలకలం రేపడమే కాకుండా, అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకుపోయిందో మరోసారి నిరూపించింది.

## అకాల వర్షా నికి సిద్దిపేట జిల్లాలో 3887 ఎకరాల్లో పంట నష్టం

**సిద్దిపేట:** జిల్లాలో కురిసిన అకాల వర్షానికి 3887 ఎకరాల్లో మొక్కజన్న, సన్ ఫ్లవర్ పంటలకు నష్టం వాటిల్లింది. మంగళవారం డీఏవో స్వరూప రాణి తొగుట మండలంలో పంటలు దెబ్బతిన్న గ్రామాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని 40 గ్రామాల్లో 1998 మంది రైతులకు సంబంధించి మొత్తం 3887 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వీటిలో 1209 మంది రైతులకు 2356 ఎకరాల్లో మొక్కజొన్న, 789 మంది రైతులకు 1531 ఎకరాల్లో సన్ ఫ్లవర్ పంటలు దెబ్బతిన్నాయి. అత్యధికంగా దౌల్తాబాద్ మండలం మంతూరులో 202 ఎకరాల్లో మొక్కజొన్న, తొగుట మండలం లింగాపూర్ లో 83 ఎకరాల్లో సన్ ఫ్లవర్ పంటలకు నష్టం వాటిల్లింది. దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాథమిక నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్ కు నివేదికను సమర్పించనున్నారు. ఈ సందర్భంగా డీఏవో క్షేత్ర స్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను పంపుతామని, ప్రభుత్వం నుంచి వచ్చే అదేశాల ప్రకారం నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు.

# అడోబ్ సీఈఓతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- పెట్టుబడులు, ఏఐ ప్రభావంపై కీలక చర్చ
- 'తెలంగాణ రైజింగ్-2047 విజన్' బోర్డు సభ్యుడు శాంతను నారాయణ్‌తో సీఎం ప్రత్యేక సమావేశం



**హైదరాబాద్, మహా :** తెలంగాణను గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అడోబ్ సంస్థ సీఈఓ, 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్' బోర్డు సభ్యుడు శాంతను నారాయణ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, భవిష్యత్తు ప్రణాళికలపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) రాకతో ఉద్యోగ అవకాశాలపై పడే ప్రభావం, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వాల్సిన ఆవశ్యకతపై ప్రధానంగా అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న ఆధునిక మార్పులను అందిపుచ్చుకుంటూ, అగ్రశ్రేణి ఐటీ, ఉత్పాదక సంస్థలను తెలంగాణకు ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఈ భేటీలో ప్రస్తావించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు హరిత ఇంధన రంగంలో రాష్ట్రం సాధించాల్సిన పురోగతిపై ఇరువురు ప్రతినిధులు పలు కీలక అంశాలను సమీక్షించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్న ప్రణాళికలకు అడోబ్ సీఈఓగా, విజన్ బోర్డు కీలక సభ్యుడిగా శాంతను నారాయణ్ అందిస్తున్న పూర్తి స్థాయి సహకారాన్ని సీఎం ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసిస్తూ హృదయపూర్వకంగా అభినందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవం ఆర్థిక వ్యవస్థపై చూపే ప్రభావంపై సమావేశంలో లోతైన చర్చ జరిగింది. ముఖ్యంగా ఏఐ కారణంగా ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి తగిన వ్యూహాలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. కొద్ది రోజుల క్రితం న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ సమ్మిట్'లో పాల్గొన్న రేవంత్ రెడ్డి ఏఐ టెక్నాలజీ వల్ల కోల్పోయే ఉద్యోగాలపై జాతీయ స్థాయిలో ఒక అంచనా వేయాల్సిన అవసరం ఉందని ప్రతిపాదించారు. దానికి అనుగుణంగానే మారుతున్న కాలానికి తగ్గట్లుగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు భారీ పెట్టుబడులు పెట్టాలని ఆయన స్పష్టం చేశారు.

## నేను లేకుంటే పాక్ ప్రధాని ఎప్పుడో చనిపోయేవాడు

### ట్రంప్ షాకింగ్ కామెంట్స్

**మహా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2026 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రసంగం మధ్యలో భారత్‌పాక్ సరిహద్దుల్లో కాల్పుల విరమణ గురించి ప్రస్తావిస్తూ ట్రంప్ నోరుజారారు. నేను గనుక జోక్యం చేసుకోకపోయి ఉంటే పాకిస్థాన్ ప్రధాని చనిపోయి ఉండేవాని అని ట్రంప్ అనడం చర్చనీయాంశమైంది. తాను 8 యుద్ధాలు ఆపానని ట్రంప్ మళ్లీ ఈ వేదికపై చెప్పుకున్నాడు. ట్రంప్ శాంతి చర్చలు జరపకుంటే ఇండియా దాడుల్లో పాక్ ప్రధాని చనిపోయి ఉండేడని ఆయన అన్నారు. అమెరికా జోక్యం చేసుకోకపోతే ఇండియా చేసిన ఆపరేషన్ సిందూర్‌లో దాదాపు 35 మిలియన్ల మంది చనిపోయి ఉండేవారని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తనతో చెప్పారని ట్రంప్ అన్నారు.

# బాన్సువాడ, కామారెడ్డి, రుద్రూర్ ఘటనలపై డీజీపీని కలిసిన బీజేపీ నేతలు

## తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి.. ఎంఐఎం ఆగడాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్న రాంచందర్ రావు

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వరుస హింసాత్మక ఘటనలు శాంతిభద్రతలపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంటూ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆధ్వర్యంలో బిజెపి నాయకుల బృందం రాష్ట్ర డీజీపీని కలిసింది. డీజీపీని కలిసిన బృందంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతం రావు, వేముల అశోక్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ తదితరులున్నారు. ప్రధానంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ, కామారెడ్డి పట్టణం, అలాగే నిజామాబాద్ జిల్లా రుద్రూర్ ప్రాంతాల్లో జరిగిన మూడు తీవ్రమైన సంఘటనలను ప్రస్తావిస్తూ, ఇవన్నీ రాష్ట్రంలో చట్ట వ్యవస్థ పూర్తిగా క్షీణించిందనే దానికి నిదర్శనమని డీజీపీ దృష్టికి బీజేపీ నేతలు తీసుకు వెళ్ళారు. ఈ మూడు ఘటనలపై ఎలాంటి పక్షపాత ధోరణి అవలంబించకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపి దోషులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల్లో చట్టంపై విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. అదే విధంగా బీజేపీ కార్యకర్తలపై బనాయించిన తప్పుడు కేసుల ఉపసంహరించుకోవాలని డీజీపీకి సమర్పించిన లేఖలో పేర్కొనడం జరిగింది. డీజీపీ శివధర్ రెడ్డిని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తీవ్రంగా దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాన్సువాడ, కామారెడ్డి, రుద్రూర్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వరుస ఘటనలు రాష్ట్రంలో మత ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు.



ఈ పరిస్థితులపై డీజీపీకి పూర్తి వివరాలతో వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. బాన్సువాడ ఘటనపై మాట్లాడుతూ, ఒక హిందూ యువతి భక్తి గీతాలు వినడాన్ని అభ్యంతరం చెప్పి ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేయడం, అవమానించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్తతను రెచ్చగొట్టారని ఆరోపించారు. ఈ ఘటనకు నిరసనగా హిందూ సంస్థలు బంద్‌కు పిలుపునివ్వగా, ఆ సందర్భంలో ప్రధానంగా హిందూ యువకులనే లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకపక్షంగా అరెస్టులు చేశారని విమర్శించారు. సుమారు 27 మందిని జైలుకు పంపడమే కాకుండా, మరికొందరిని "అప్స్కాండింగ్"గా చూపుతూ వారి కుటుంబాలను వేధిస్తున్నారన్నారు. కామారెడ్డిలో, బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గుంపుగా వచ్చి దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ఘటనలో వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారని, మజ్లీస్ పార్టీకి చెందిన వారి సహకారం కూడా ఉందని తెలిపారు. బిజెపి కార్యకర్తలు అడ్డుకోవడం వల్లే ఎమ్మెల్యేకు ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో, స్థానిక న్యాయవాది కళ్యాణిపై దాడి చేయడం అత్యంత అమానుషమని అన్నారు. ఒక మహిళా న్యాయవాదిపై దాడి జరగడం చట్టసువ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో సూచిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ ఘటన కూడా మత ఘర్షణ వాతావరణాన్ని సృష్టించేలా జరిగిందని తెలిపారు. ఉత్తర తెలంగాణ మొత్తం మీద మజ్లీస్ పార్టీకి చెందిన అరాచకాలు పెరుగుతున్నాయని, కొన్ని వర్గాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ కూడా అధికార పార్టీ ఒత్తిళ్లకు లోబడి పనిచేస్తోందని, దాడులు ఎదుర్కొన్న వారిపైనే కేసులు పెట్టి, అసలు నిందితులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ లో అమ్మవారి ఆలయం, బార్కాస్ లో హనుమాన్ ఆలయం, సఫిల్‌గూడ, ముత్యాలమ్మ ఆలయం, కీసర హనుమాన్ ఆలయం వంటి పలు ఆలయాలపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఇవన్నీ ఒకే దిశగా జరుగుతున్నాయా? దీని వెనుక ఎవరు ఉన్నారు? అని ప్రశ్నించారు. ఈ ఘటనలను అడ్డుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ప్రోత్సహిస్తున్నట్టు పరిస్థితులు ఉన్నాయన్నారు. బీజేపీ కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, ఘర్షణలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యత పూర్తిగా ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉందని, హోంమంత్రిగా కూడా ఆయనే ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈ అంశాలపై డీజీపీ సానుకూలంగా స్పందించి, తగిన విచారణ చేపడతామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

# ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని.. ఫిక్స్

## ఏపీ అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

**అమరావతి, మహా:** ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని అని తాము ఫిక్స్ అయ్యామని, అదే నినాదంతో ఎన్నికలకు వెళ్లామని, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే చెప్పామని మంత్రి నారా లోకేశ్ అని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఏపీ కేపిటల్‌పై స్పష్టత ఇచ్చారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 22 చోట్ల కస్టర్స్‌ను గుర్తించినట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలో ఆటోమోటివ్ క్లస్టర్డ్, కర్నూలు జిల్లాలో రెన్యూవబుల్ ఎనర్జీ, సిమెంట్ క్లస్టర్డ్, కడప, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్ మేనిప్యాక్చర్ క్లస్టర్డ్, నెల్లూరులో గ్లాస్, ఏసీ క్లస్టర్డ్, ప్రకాశం జిల్లాలో కంప్రెస్ బయోగ్లాస్, అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్, ఆక్వా క్లస్టర్‌డ్‌ను తీసుకొస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

ANN తెలుగు
మహా పత్రిక 03
గురువారం, హైదరాబాద్ | 26-02-2026 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM

# బకాయి వేతనాలు చెల్లించకుంటే నిరవదిక సమ్మె

- సిఐటియు జిల్లా కార్యదర్శి గ్యార పాండు
- పంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ హెచ్చరిక
- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు ధర్నా
- జిల్లా డిఆర్ఓకు వినతి పత్రం అందజేత




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**

పంచాయతీ సిబ్బందికి మూడు నెలల బకాయి వేతనాలు వారం రోజుల్లో చెల్లించకుంటే నిరవదిక సమ్మెకు దిగుతామని, గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు హెచ్చరించారు. బుధవారం గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన కార్మికులు, అనంతరం డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్యార పాండు మాట్లాడుతూ... పంచాయితీ సిబ్బందిని కూడా 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని అన్నారు. జీఓ నెం 51ని సవరించాలి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలి. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లను కల్పించాలని కోరారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి అందరికి వేతనాలు చెల్లించాలని కోరారు. పంచాయతీల అవసరాల ప్రాతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలి. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి.. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ. 10,000/లు కాకుండా రూ.20,000/లు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు. మరోవైపు కొత్తగా వచ్చిన సర్పంచులు ఆన్లైన్లో పేర్లు లేని కార్మికులను తొలగిస్తామని చెప్పి బెదిరింపులకు గురి చేస్తున్నారు. కార్మికులపై ఈలాంటి బెదిరింపులకు పాల్పడకుండా చర్యలు తీసుకొని కార్మికుల పేర్లను ఆన్లైన్లో ఎక్కించాలని కోరారు. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందక అనేక ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. వీరికి వెంటనే వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమ్మెకు కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, శ్రీనివాస్, పెంటయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దేవదాసు, రాష్ట్ర నాయకులు జ్యోతి, జగన్, శేఖర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం



**ఆమనగల్లు, మహా :**అమనగల్లు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం తొలిరోజు మొత్తం 430 మంది విద్యార్థులకు గాను 412 మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకుహాజరయ్యారు.పరీక్షలను మాధవరావు, వసుందర పర్యవేక్షిస్తున్నారు. కాగా పరీక్ష కేంద్రం పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి తెలిపారు. పరిక్షా కేంద్రం పరిధిలో గల జిరాక్స్ కేంద్రాలను కిరాణం దుకాణాలను బంద్ చేయించారు. పరీక్షా కేంద్రం వద్ద తన సిబ్బందితో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. పరిక్షా కేంద్రం వద్ద చుట్టు పక్కల పరిసారాలలో మొబైల్ ఫోన్ లను అనుమతించడం లేదు. తొలిరోజు విద్యార్థులు ఒక్కరు కూడా ఆలస్యంగా రాలేదు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు పరీక్ష కేంద్రానికి 8 గంటలకే చేరుకున్నారు.ఆయా కేంద్రాల్లో హాల్ నెంబర్లతో కూడిన నోటీస్ బోర్డుల వద్ద విద్యార్థులతో కిటకిటలాడింది.

## సుందరీ కరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మానుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం వెంకట్ రెడ్డి**



**మొయినాబాద్ మహా:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో వేలాది ఎకరాలను సేకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనుకోవడం మానుకోవాలని..... పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షీణించిన పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఆడంబరాలకు పోయి ఇటువంటి ప్రాజెక్టులు చేపట్టడం అంటే మునిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అయితది తప్ప ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు. ఖాళీ ఖజానాలో రైతు భరోసా ఫీజు రీబర్స్మెంట్, సీఎం రిలీఫ్ ఫండ్ మరియు జీతాలు కూడా సక్రమంగా ఇవ్వలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి నిరార్థక ప్రాజెక్టులు చేపట్టడం అవివేకమని ప్రస్తుతం ఉన్న మూసిని సుందరీకరించి రెండు వైపులా సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేసి ఉద్యానవనాలు నిర్మించి మంచినీరు ప్రవహించేలా చేయడం ఉత్తమం తప్ప, సోకులకు పోయి అతి చేయడం తగదని, ప్రజలు మరియు ప్రతిపక్షాల ఆందోళనలు కాదని ముందుకు వెళితే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

## పసికూన ప్రాణాన్ని బలికొన్న దుర్మార్గులను శిక్షించాలి

**రాష్ట్ర డిజిపికి మెమోరాండం అందించిన జాన్ వెస్లీ**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆధునిక సమాజంలో అంటరానితనం పేరుతో దుర్మార్గాలకు పాల్పడుతున్న, అగ్రకుల అహంకారులను కఠినంగా శిక్షించాలని జాన్ వెస్లీ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని, కమ్మెరగుడిలో దళిత, రజక కుటుంబ వ్యక్తులను కులం పేరుతో దూషించి, తీవ్రంగా కొట్టి హింసించి, రెండు నెలల పసికూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారీ దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణా రాష్ట్ర డిజిపికి మెమోరాండం ఇచ్చిన సిపిఎం రాష్ట్రకార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కా. జూలకంటి రంగారెడ్డి, కా. సాగర్, రాష్ట్రకమిటీ సభ్యులు కా. స్కైలాబ్, కా. ఆశయ్య, కా. శ్రీరామ్ నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు కా. డి. జీ.నర్సింహా రావు తదితరులు.

## జర్నలిస్ట్ కప్ - 2026 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**పినపాక, మహా:**పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం..మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా యువతను మంచి దిశగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.అదేవిధంగా ఈ క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడా సదుపాయాల మెరుగుదలతో యువతకు మరింత అవకాశాలు కలుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపిడివో వెంకటేశ్వరరావు , ఎల్చిరెడ్డిపల్లి సర్పంచ్ సోడే విజయలక్ష్మి , బయ్యారం సర్పంచ్ వాగు బోయిన చంద్రరావు , బయ్యారం ఉపసర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి , ఉప్పాక ఉపసర్పంచ్ రామ్మోహన్ , జానంపేట ఉపసర్పంచ్ దాట్ల రాజేష్ , గంగిరెడ్డి వెంకటరెడ్డి , గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఉడుముల లక్ష్మారెడ్డి , పేరం వెంకటేశ్వర్లు , బండారి సాంబ , గుడిబండ మధుసూదన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, యువత,పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చాలి



**అమనగల్లు,మహా :** ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమయ్యే తాగునీటి వసతులను, ఆరోగ్య కేంద్రాలు, ఇతర వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడుఅధికారులు పర్యవేక్షణ చేయాలని ఆమనగల్లు ఎబివిపి నాయకులు లండం మల్లేష్, శివ కోరారు. ఆయా మండలాల నుండి విద్యార్థులు పరీక్షలు రాయడానికి వస్తారని, విద్యార్థులు నిమిషం ఆలస్యమైనా హాజరయ్యే విధంగాచూడాలన్నారు.

## కౌన్సిలర్ పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు !

- వాడి వేడిగా మారిన పట్నం రాజకీయం
- ఇప్పటికే బీఆర్ఎస్ కౌన్సిలర్ పై కలెక్టర్కు ఫిర్యాదు
- ఇప్పుడు కాంగ్రెస్ కౌన్సిలర్ పై ఫిర్యాదు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:**ఇబ్రహీంపట్నం 9వ వార్డు కౌన్సిలర్ పై ఆర్డీఓకు ఫిర్యాదు చేసిన రవీందర్ రెడ్డి. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక మధ్యలోనే నిలిచిపోవడం, ఆకుల ఆకుల యాదగిరి కోర్టుకెళ్లడం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో నిబంధనల ఉల్లయించారని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 9వ వార్డులో రాజకీయ మలుపులు తిరుగుతున్నాయి. మున్సిపాలిటీలో 9వ వార్డు నుంచి కౌన్సిలర్ గా విజయం సాధించిన రాఘవేందర్ రావుపై, బిజెపి అభ్యర్థి జక్కు రవీందర్ రెడ్డి రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అనంతరెడ్డికి ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీలో గతంలో కాంట్రాక్టర్ పనులు చేసి లబ్ధి పొందిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి సదరు కౌన్సిలర్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే బీఆర్ఎస్ కౌన్సిలర్ల పై, తమ ప్రత్యర్థులు కలెక్టర్కు ఫిర్యాదు చేయగా, బుధవారం కాంగ్రెస్ కౌన్సిలర్ పై ఫిర్యాదు చేయడంతో, ఇబ్రహీంపట్నం రాజకీయాలు మరింత వాడి వేడిగా మారుతున్నాయి. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక పూర్తవకముందే, ఇరు పార్టీల కౌన్సిలర్ల పై ఫిర్యాదులు తలెత్తడంతో పరిస్థితి ఎంతవరకు దారితీస్తుందో అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇలాంటి సమస్యల మధ్య చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఎలా ఉంటుందోనని ఆసక్తికరంగా ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాపర్ దోపిడీ..

**రైతుల కష్టానికి దొంగల దెబ్బ..**



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అర్ధరాత్రి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాపర్ దోపిడీ ఘటన కలకలం రేపింది. మండలంలోని వెంకటపతినగర్ పరిధిలో ఉన్న వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ ను మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు పగలగొట్టి అందులోని కాపర్ వైర్లను చోరీ చేశారు. ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట చేతికి వచ్చే సమయంలో ట్రాన్స్ ఫార్మర్ దెబ్బ తినడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో సాగు పనులకు అంతరాయం కలగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న తమపై దొంగల దెబ్బ మరింత భారంగా మారిందని వారు రైతులు వాపోతున్నారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని దొంగలు పగలగొట్టిన ట్రాన్స్ ఫార్మర్‌ను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు ట్రాన్స్ కో సిబ్బందిన తెలిపారు.అలాగే మణుగూరు సమితి సింగారం కోడిపుంజుల వాగు సమీపంలో కూడా దుండగులు మరో ట్రాన్స్ ఫార్మర్‌ను పగలగొట్టినట్లు గుర్తించారు. అక్కడికి చేరుకున్న విద్యుత్ శాఖ అధికారులు పరిస్థితిని పరిశీలించి వివరాలు సేకరించారు.ఇటీవలి కాలంలో ట్రాన్స్ ఫార్మర్ దోపిడీలు పెరుగుతున్న నేపథ్యంలో రాత్రి పూట పహరా బలోపేతం చేయాలని, దుండగులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు పోలీసు, విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికులకి గాయాలు



**ఆమనగల్లు, మహా :**తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికులకు గాయాలయ్యాయి.కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రౌత పర్వతలు, ముచ్చర్ల ముత్యాలు అనే గీత కార్మికులు వృత్తినిర్వహణలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యారు . వెంటనే ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా, నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గౌడ కులస్థులు కోరుతున్నారు. సంఘటన వివరాలు తెలుసుకున్న సర్పంచ్ మహేందర్ గౌడ్, స్థానిక నాయకులతో కలిసి భాదితుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పోడు భూమి సమస్యపై.. ఎమ్మెల్యే పాయం ప్రత్యేక చొరవ..



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని కట్టు మల్లారం గ్రామంలో నెలకొన్న పోడు భూమి సమస్యపై పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అటవీ అధికారులను కార్యాలయానికి పిలిపించి సమస్యను సమగ్రంగా చర్చించారు. పోడు భూముల విషయంలో గ్రామస్తులకు అన్యాయం జరగకుండా చట్టపరమైన పరిధిలో పరిష్కారం కనుగొనేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామ ప్రజల హక్కుల పరిరక్షణలో తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ జగిడి ప్రసాద్, కుంజా వీరభద్రం, కొర్సా చంద్రయ్య, కొర్సా వెంకటేశ్, కుంజా ప్రసాద్, మడకం లక్ష్మయ్యతో పాటు అటవీ అధికారులు, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.తమ సమస్యపై స్పందించి చొరవ చూపిన ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయండి

**ఆరోగ్యశాఖ మంత్రి కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**



**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ)ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయండి అని బుధవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహనిరాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్సి) ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు అందిస్తూ మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంత్రికి వివరించారు.ప్రస్తుతం ఉన్న పిహెచ్సి పరిమిత సదుపాయాలతో ఉన్నందున ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీనిని 30 పడకలు అప్‌గ్రేడ్ గా మారుస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి పై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందిస్తూ ఈ ప్రతిపాదనను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు, ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారన్నారు.

## పర్ణశాల ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ డే

**సీతారామ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ**




**మహా దుమ్ముగూడెం:**మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్ణశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ సున్నం సమ్మయ్య అధ్యక్షతన పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబా, ఉపసర్పంచ్ వాగే శ్రీధర్ ముఖ్య అతిథులుగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.సీతారామ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. పది ఫలితాల్లో పర్ణశాల పాఠశాలకు జిల్లాస్థాయిలో పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యల పరిష్కారానికి వినతి



**ఆమనగల్లు, మహా :**ఆమనగల్లు మున్సిపాలిటీ 9వ వార్డు విద్యానగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మురికి కాలువలు, సీసీ రోడ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులుఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, కమిషనర్ శంకరు, వైస్ చైర్మన్ గీతకు వినతిపత్రంఅందజేసి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. త్వరలోనే స్థల పరిశీలన చేసి అవసరమైన చర్యలు చేపడతామని వారు హామీ ఇచ్చారు.

## గద్దర్ విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేయండి



**ఆమనగల్లు, మహా :**కల్వకుర్తిలో మార్చి 8న నిర్వహించ తలపెట్టిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ విష్కరణ, సభనువిజయవంతం చేయాలని విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ కోరారు.బుధవారం ఆమనగల్లులో విగ్రహావిష్కరణ పోస్టర్ ను కౌన్సిలర్ పాపిశెట్టి రాము లతో కలిసి ఆవిష్కరించారు. ఆవిష్కరణ సభకు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. నాయకులు జిల్లెల నర్సింహా, రజితక్క,బిక్షపతి,బొజ్జన్న,గోపాల్, సాత్రి నర్సింహా,శేఖర్,సుధాకర్, జంగయ్య,పరమేష్ పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు చైర్మన్

**బస్తీ బాటలో సమస్యల పరిష్కారానికి హామీ!**



**ఆమనగల్లు, మహా :**ఆమనగల్లు మున్సిపాలిటీలోని 7వ వార్డు వెంకటేశ్వర కాలనీలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్ 'బస్తీ బాట' కార్యక్రమం నిర్వహించారు. ఉదయం కాలనీ వాసులతో కలిసిమార్నింగ్ వాక్ చేస్తూ, నీటి సరఫరా, పారిశుధ్యం,డ్రైనేజీ మరియు వీధి దీపాల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిరంజన్ నాయక్ , మాజీ కౌన్సిలర్ విజయకృష్ణ, సంపంగి శీను,అలీఖాన్, దేరంగుల శేఖర్,ఈశ్వర్,పూసలి సత్యం,బ్రహ్మం, వెంకటేష్ తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి..

**చైర్మన్ పత్య**



**అమనగల్లు, మహా :**ఆమనగల్లు పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి దృష్టిసారించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అన్నారు.ఆమనగల్లు పురపాలక సంఘం గౌరవ కౌన్సిల్ తొలిసాధారణ సమావేశం బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలోమున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్మన్ గీత ఆచారి, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాలపై చర్చించికీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలనినిర్ణయించారు.ప్రతి వార్డులో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, మురుగు కాలువల నిర్వహణ సమస్యలు లేకుండా చూడాలని సూచించినట్లు తెలిపారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసులకు సహకరించండి

**అవగాహన సదస్సులో ట్రాఫిక్ సీఐ ప్రమోద్ కుమార్**




**రాజేంద్రనగర్ మహా ;** ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించండి అంటూ శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. రెండో విడత \ఏరీవ్ అలీవ్ కార్యక్రమంలో భాగంగా 22 నుంచి 28 వరకు వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. శంషాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి కిషన్ గూడా ఫ్లైఓవర్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధరించడంతో ప్రమాదాల నుండి ప్రాణాలను రక్షించడంలో దాని ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే దుష్పరిణామాలను వాహనదారులకు వివరించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లు వేగాన్ని నియంతించుకొని వరుస క్రమంలో, యూటర్న్ లో చూసుకొని రోడ్డును క్రాస్ చేస్తున్న పాదాచారులను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలి. మనల్ని మనం కాపాడుకుంటూ ఇతరులను రక్షించే బాధ్యత మనపై ఉందన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించండి. కార్యక్రమంలో ఎస్సై అనిల్ కుమార్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ANN తెలుగు

మహా పత్రిక

గురువారం, హైదరాబాద్
26-02-2026

మహా ప్రత్యేకం
04

# బెంగాల్ ఎక్స్‌ప్రెస్



## మళ్ళీ దీదీ

**ప్రజాభిప్రాయం.. మమత వైపే.. సర్వేలన్నీ ఒకే మాట**
**బీజేపీ మ్యాజిక్ చేస్తుందా? పెరుగుతుందా? తగ్గుతుందా?**

**(మహా ప్రత్యేకం)**

పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఇందులో ఒక్క అసోం మినహా ఎక్కడా బీజేపీ అధికారంలో లేదు. పుదుచ్చేరి లో ఎన్డీఏ తరుపున రంగస్వామి కాంగ్రెస్ అధినేత రంగస్వామి సీఎంగా ఉన్నారు. ఇపుడు నాలుగు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతానికి ఎన్నికలు జరగనున్నాయి. మార్చిలో షెడ్యూల్ రానుండగా, ఏప్రిల్ లో ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో తళపతి విజయ్ ఎంట్రీతో ముక్కోణపోటీ ఉండగా, మిగతా రాష్ట్రాల్లో ముఖాముఖి పోటీ వాతావరణం కనబడుతోంది.

### ఘర్షణాత్మక బెంగాల్

పశ్చిమ బెంగాల్ రాజకీయాలు తీవ్రమైన ఎన్నికల హింస, సుదీర్ఘ వామపక్ష పాలన (34 ఏళ్లు) మరియు తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యంతో కూడిన ప్రత్యేక చరిత్రను కలిగి ఉన్నాయి. మమతా బెనర్జీ నేతృత్వంలో టీఎంసీ వరుసగా గెలుస్తూ వస్తుండగా, బీజేపీ బలమైన ప్రతిపక్షంగా ఎదిగింది. ఇక్కడ రాజకీయం సామాజికసాంస్కృతిక అంశాలతో ముడిపడి ఉంటూ, తరచుగా ఘర్షణలకు దారితీస్తుంది. అంతర్గత కలహాలు బెంగాల్ లో బీజేపీని దెబ్బతీస్తున్నాయి.

### వామపక్షాల సుదీర్ఘ పాలన

1977 నుండి 2011 వరకు (34 ఏళ్లు) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) ]నాయకత్వంలోని వామపక్ష ఫ్రంట్ నిరంతరాయంగా పాలించింది, ఇది ప్రపంచంలోనే అత్యధిక కాలం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమ్యూనిస్ట్ ప్రభుత్వం.

### మమతా బెనర్జీ ఆధిపత్యం

2011లో వామపక్షాల ఏకఛత్రాధిపత్యాన్ని అంతం చేస్తూ మమతా బెనర్జీ 'పరివర్తన్' నినాదంతో అధికారంలోకి వచ్చి, అప్పటి నుండి బలమైన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత పదిమేనేళ్ళుగా అధికారంలో ఉన్నారు. మరో టర్మ్ కోసం కన్నేశారు. హ్యాట్రిక్ కొట్టిన మమత.. నాలుగోసారి విజయం కోసం అడుగులు వేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాన పార్టీలు ప్రచారం మొదలుపెట్టేశాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. బీజేపీ తరపున ప్రచారం సాగిస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రచార బాధ్యతను ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తీసుకున్నారు. ఈసారి బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు నడిచే అవకాశముందని ప్రచారం ఉన్నా, ఈసారి గతంలో ఉన్నంత తీవ్ర పోటీ లేదని సర్వేలు చెబుతున్నాయి.

## యువత బిజెపి వైపు

**బెంగాల్ యువత ఎక్కువగా బీజేపీకి మద్దతుగా ఉన్నారని సర్వే వెల్లడించింది. 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వారు కాషాయపార్టీకి అండగా ఉన్నారు. సీనియర్ సిటిజనులు మాత్రం మమతా బెనర్జీపైనే నమ్మకం ఉంచారు. అయితే దీదీ ప్రభుత్వ పనితీరుపై మాత్రం బెంగాల్ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. టీఎంసీ ప్రభుత్వం బాలేదని 40.6 శాతం మంది నిర్మోహమాటంగా తేల్చేశారు. 38.3 శాతం మంది మాత్రం ప్రభుత్వ పనితీరు బాగుదంటూ కితాబిచ్చారు. ముస్లింల్లో సగానికి పైగా మమతా ప్రభుత్వంపై సంతృప్తి వ్యక్తం చేయగా.. ఎస్సీ, ఎస్టీల్లో మాత్రం 50 శాతం కంటే ఎక్కువ మంది పేలవం అంటూ పెదవి విరిచారు. ఓటు ఎవరికి వేయాలో ఇంకా నిర్ణయం తీసుకోని వారు 18.5 శాతం మంది అని సర్వే తెలిపింది.**

### సీఎంగా దీదీ బెస్ట్

**ముఖ్యమంత్రి పదవికి మమతా బెనర్జీ మాత్రమే సరైన నాయకురాలని బెంగాల్ ప్రజలు క్లియర్‌కట్‌గా తేల్చేశారు. సర్వేలో ఆమెకు 35.4 శాతం మంది మద్దతు ప్రకటించారు. బీజేపీ నాయకుడు సువేందు అధికారికి 20.9 శాతం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య 14.8 శాతం మద్దతుతో రెండుమూడు స్థానాల్లో నిలిచారు. కాగా, ఈ ఏడాది ఏప్రిల్-మే నెలలో బెంగాల్ ఎన్నికలు జరగనున్నాయి.**

### ఇండియా టుడే సర్వేలోనూ...

**బెంగాల్లో ఇవాళ లోక్ సభ ఎన్నికలు జరిగితే మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ 2024లో సాధించిన విజయాన్ని పునరావృతం చేసే అవకాశం ఉందని ఇండియా టుడే మూడ్ ఆఫ్ ద నేషన్ తాజా సర్వే తేల్చేసింది. అప్పట్లో గెలిచిన అన్ని సీట్లను టీఎంసీ నిలుపుకుంటుందని ఇండియా టుడే తేల్చింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని 42 సీట్లలో టీఎంసీ 29 సీట్లు గెలుచుకుంది. బిజెపి 12 సీట్లతో రెండవ స్థానంలో నిలిచింది. ఇప్పుడు ఎన్నికలు జరిగినా అవే ఫలితాలు దాదాపుగా వస్తాయని సర్వేలో తేలింది. ఇండియా టుడే తాజా సర్వేలో తృణమూల్ కాంగ్రెస్ 28 ఎంపీ సీట్లు గెల్చుకునే అవకాశం ఉందని తేల్చింది. బీజేపీ రెండు సీట్లు పెంచుకుని 14 సీట్లు సాధిస్తుందని అంచనా వేసింది. గత ఆగస్టులో నిర్వహించిన సర్వేలో ఇండియా టుడే బీజేపీ 11 సీట్లు మాత్రమే గెలుస్తుందని, తృణమూల్ కు 31 సీట్లు వస్తాయని తెలిపింది. కానీ బీహార్ ఫలితాల తర్వాత ఈ స్వల్పమార్పు వచ్చినట్లు తెలుస్తోంది. అయినా ఇప్పటికీ తృణమూల్ కాంగ్రెస్ గెలుపు అవకాశాలకు వచ్చిన ఢోకా ఏదీ లేదని మాత్రం తేలిపోయింది.**

### మళ్లీ దీదీకే చాన్స్

మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశముందని 'ఓట్ వైబ్' సర్వే అంచనా వేసింది. దీని ప్రకారం 39.6 శాతం మంది ఓటర్లు దీదీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నారు. కమలం పార్టీకి ఓటు వేస్తామని చెప్పిన వారు 30.5 శాతం మంది మాత్రమే. నిమ్న వర్గాల నుంచి కాషాయ పార్టీకి ఎక్కువ మద్దతు లభిస్తున్నదని సర్వే తెలిపింది. ఎస్సీ (50%), ఎస్టీ (38%), ఓబీసీ ఓటర్లలో (44%) అధిక శాతం బీజేపీ వైపు మొగ్గు చూపారు. మైనారిటీలు మమతా బెనర్జీ పార్టీకే జై కొట్టారు. ముస్లిం ఓటర్లలో 54 శాతం మంది తృణమూల్ వైపు నిలిచారు. హిందూ సాధారణ వర్గం ఓటర్లలో అత్యధిక మద్దతు కూడా తృణమూల్ కాంగ్రెస్‌కే దక్కడం విశేషం.

### సిట్టింగ్ ఎమ్మెల్యేలపై నెగిటివ్

ఎమ్మెల్యేల స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్నట్టు సర్వే బయటపెట్టింది. కేవలం 26.9 శాతం మంది ఓటర్లు మాత్రమే తమ సిట్టింగ్ ఎమ్మెల్యేను తిరిగి ఎన్నుకునేందుకు అనుకూలంగా ఉన్నారు. అదే పార్టీ నుండి వేరే అభ్యర్థిని నిలబెట్టాలని ఎక్కువ మంది ఓటర్లు కోరుకుంటున్నారు. అధికార పార్టీ అభ్యర్థిని మార్చకపోతే ప్రత్యర్థి పార్టీకి ఓటు వేయాలని యోచిస్తున్నారు.

### బీజేపీకి అంతర్గత కలహాలు మైనస్

బెంగాల్‌లో బీజేపీ ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాళ్లు అంతర్గత కలహాలు, వర్గ విభేదాలని 20 శాతం మంది ఓటర్లు అభిప్రాయపడ్డారు. బెంగాల్ సంస్కృతిని అర్థం చేసుకోలేదనే అభిప్రాయాన్ని 16.2 శాతం మంది సర్వేలో వ్యక్తం చేశారు. ఆకర్షణీయమైన రాష్ట్ర నాయకుడు లేకపోవడం బీజేపీకి మరో మైనస్ అని 14.5 శాతం మంది పేర్కొన్నారు.



### బెంగాల్ దంగల్ లో విన్నర్ ఎవరు?

బెంగాల్ దంగల్ లో విజేత ఎవరనే ప్రశ్నపై రకరకాల చర్చలు సాగుతున్నాయి. మెజారిటీ సర్వేలు మమత విజయాన్ని ఖాయం చేస్తుండగా, రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చని అనేక ఉదాహరణలు చూపాయి. ఇందుకు హర్యానా ఫలితమే ఉదాహరణ.

### పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ప్రొఫైల్ మరియు ముఖ్య వివరాలు:

మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు: 294.
పాలక పక్షం (2021 ఎన్నికల తర్వాత): ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ).

### ప్రధాన ప్రతిపక్షం:

**భారతీయ జనతా పార్టీ (బీజేపీ).**
నియోజకవర్గాల నిర్మాణం: ఇవి 1862 నుండి ఉన్న పాత అసెంబ్లీ నిర్మాణాల నుండి 1950లో ఆధునిక రాష్ట్రంగా ఏర్పడ్డాయి.

## ద్రావిడ కోటలో.. కొత్త పోరు



తమిళనాడులో అధికార డీఎంకే కూటమి బలంగా ఉంది. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం రాకతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అన్నా డీఎంకే తను కోల్పోయిన వైభవాన్ని చాటుకోవాలని చూస్తుంటే, బీజేపీ తన ఓటు బ్యాంకును పెంచుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది. కాంగ్రెస్ ఇక్కడ డీఎంకేపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. సీట్ల సర్దుబాటు విషయంలో డీఎంకే ఈసారి కఠినంగా వ్యవహరించే అవకాశం ఉండటంతో కాంగ్రెస్‌కు ఇది సవాలుగా మారింది. త్రిముఖ పోరులో డీఎంకేకు లాభం కలుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. విజయ్ పార్టీ భారీగా సీట్లు సాధించే అవకాశం కనబడుతోంది.

### కేరళ: యుడిఎఫ్ గెలుస్తుందా?

సాధారణంగా కేరళలో ఐదేళ్లకోసారి ప్రభుత్వం మారుతుంది, కానీ గత ఎన్నికల్లో పినరయి విజయన్ ఆ సంప్రదాయాన్ని బ్రేక్ చేశారు. ఇప్పుడు వరుసగా మూడోసారి అధికారం దక్కించుకోవాలని ఎల్‌డిఎఫ్ చూస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ కి ఇది చావో రేవో లాంటి ఎన్నిక. ఒకవేళ ఇక్కడ కూడా కాంగ్రెస్ ఓడిపోతే, జాతీయ స్థాయిలో ఆ పార్టీ నైతిక స్థైర్యం పూర్తిగా దెబ్బతింటుంది. అటు బీజేపీ కూడా క్రైస్తవ ఓటర్లను ఆకట్టుకుంటూ ఇక్కడ బలపడాలని చూస్తోంది. ప్రియాంకా గాంధీ వాయనాడ్ నుంచి ఎంపీగా ఉండటంతో గెలుపు సాధించడం ప్రతిష్టాత్మకంగా మారింది. బీజేపీ ఇక్కడ బలం పెంచుకుంది. ఇటీవల కీలక కార్పోరేషన్ గెలిచి హిస్టరీ క్రియేట్ చేసింది.

### అసోం: బీజేపీ హ్యాట్రిక్ ఖాయమా?

అసోంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తిరుగులేని నాయకుడిగా ఎదిగారు. భివృద్ధి , హిందుత్వ నినాదాలతో బీజేపీ మూడోసారి అధికారంపై కన్నేసింది. కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అంతర్గత కుమ్ములాటలతో ఇబ్బంది పడుతోంది. పైగా కీలక నేతలు బీజేపీలో చేరడం ఆ పార్టీకి పెద్ద దెబ్బ. ఏఐయుడిఎఫ్ వంటి పార్టీలతో పొత్తులు కుదిరితేనే కాంగ్రెస్ ఇక్కడ గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది, లేదంటే బీజేపీకి మార్గం సుగమం అవుతుంది. ఈ స్టేట్ పై కాంగ్రెస్ గట్టి ఫోకస్ పెట్టింది. ప్రియాంక గాంధీ, డీకే శివకుమార్ లు స్టేట్ ఇన్ ఛార్జిలుగా ఉన్నారు.

### పుదుచ్చేరి: కేంద్రపాలిత ప్రాంతం
### కాంగ్రెస్ గెలుస్తుందా?

**పుదుచ్చేరిలో ఎన్. రంగస్వామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్‌సీ , బీజేపీ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది. గతంలో ఇక్కడ కాంగ్రెస్ బలంగా ఉండేది, కానీ నేతల వలసలు ఆ పార్టీని బలహీనపరిచాయి. ఇక్కడ కూడా డీఎంకే మద్దతుతోనే కాంగ్రెస్ తన ఉనికిని చాటుకోవాల్సిన పరిస్థితి ఉంది. చిన్న రాష్ట్రం అయినప్పటికీ, ఇక్కడ గెలుపు కేంద్రంలోని అధికార పార్టీకి ప్రతిష్టాత్మకం. పుదుచ్చేరి సీఎం పదవిని డీఎంకే కాంగ్రెస్ కు ఆఫర్ చేసింది. తమిళనాడులో మాత్రం ప్రభుత్వంలో వాటా కుదరదని తేల్చేసింది.**



## మొదటిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**మహా దుమ్ముగూడెం:** మండల పరిధిలోని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్ష కేంద్రంలో 215 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 195 మంది విద్యార్థులు హాజరయ్యారని 20 మంది విద్యార్థులు గైహాజరయ్యారని చీఫ్ సూపర్డెంట్ సిహెచ్ కృష్ణవేణి తెలిపారు. మొదటి రోజు పరీక్షలు తెలుగు ఒకేషనల్ జనరల్ కోర్సుకు పరీక్షలు నిర్వహించినట్లు, ఈ పరీక్షలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# హద్దులు దాటుతున్న రైల్వే అధికారులు

**ఆందోళనలో కారేపల్లి రైల్వే లైన్ భూ నిర్వాసితులు.. పరిహారం జాప్యం పై ఇబ్బంది పడుతున్న నిర్వాసితులు**

**కారేపల్లి, మహా:** డోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూ సేకరణ చేసిన రైల్వే అధికారులు సేకరించిన భూమి కంటే ఎక్కువ తీసుకుంటూ తాజాగా వేసిన హద్దులు నిర్వాసితులను ఎంతగానో ఆందోళనకు గురిచేస్తుంది. రైల్వే లైన్ డబ్లింగ్ లో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులందరూ కొత్తగా వేసిన హద్దు పోల్స్ పై స్పష్టత లేకపోవడంతో మానసికంగా కుంగిపోతున్నారు. గత ఏడాది అక్టోబర్ 24 న గ్రామ సభ పూర్తి చేసిన భూ సేకరణ అధికారులు పరిహారం విషయంలో కూడా రేటు నిర్ణయించక పోవడం అందరినీ ఆందోళనకు గురిచేస్తుంది. మండల కేంద్రమైన కారేపల్లి పరిధిలో ఇండ్లు,వ్యవసాయ భూములు కోల్పోయిన 60 మంది నిర్వాసితులు గందరగోళ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. నిర్వాసితుల్లో ఎక్కువశాతం పేదలే ఉండటం.. మండల కేంద్రం ఒక్కటే నాన్ ఏజెన్సీ గ్రామం కావడంతో ఇక్కడి భూములకు అంతులేని రేట్లు ఉన్నాయి.

**నిర్వాసితులకు సమాచారం కరువైంది...**

భూ సేకరణ విషయంలో జరుగుతున్న హద్దుల నిర్ణయం పై ఏం చేస్తున్నారనే విషయం పై ఇటు రెవిన్యూ నుంచి గానీ అటు రైల్వే నుంచి గానీ ఎటువంటి సమాచారం లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. భూ సేకరణ లో ఫైనల్ పబ్లికేషన్ తర్వాత మరో పది మీటర్లు



పెంచుతూ హద్దులు బాతటం...పాతి న రైల్వే సిబ్బంది కూడా స్పష్టత ఇవ్వకపోవడంతో నిర్వాసితులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

**పరిహారం చెల్లింపులో జాప్యం....**

భూసేకరణకు సంబంధించి రైల్వే శాఖ నిధులను ముందుగానే కేటాయించినప్పటికీ పరిహారం చెల్లింపులో జాప్యం ఎందుకు జరుగుతుందని దానిపై సమాధానం లేదు..రైల్వే అధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడం రెవిన్యూ అధికారులు ఎటువంటి సమాచారాన్ని నిర్వాసితులకు తెలపకపోవడంతో గందరగోళం పరిస్థితి నెలకొంది.

**నాన్ ఏజెన్సీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్న నిర్వాసితులు...**

సింగరేణి రెవెన్యూ గ్రామం నాన్ ఏజెన్సీ కాబట్టి వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.91 లక్షల చొప్పున, ఇండ్లు కోల్పోయిన వారికి గజం ఒక్కింటికి రూ.20 వేల చొప్పున మార్కెట్ రేటు చెల్లించాలని భూ నిర్వాసితులు కోరుతున్నారు. రెవిన్యూ రికార్డుల ప్రకారం మార్కెట్ వ్యాల్యూ చూసినా కారేపల్లికికి చెందిన భవనాసి గణేష్ సర్వే నెంబర్ 200/2/1/1 లో రూ.9148000 చూపుతోందని , గుండెబోయిన కోటేశ్వరరావుకు చెందిన సర్వేనెంబర్ 77అ/2 లో రూ.1125000 గా నమోదయిందని ,ఇదే గ్రామానికి చెందిన ముండ్ల సుధాకర్ సర్వేనెంబర్ 52అ/6 లో రూ.1125000 గా భూభారతిలో మార్కెట్ వాల్యూ నమోదయి ఉన్నదని పేర్కొన్నారు.ఈ ముగ్గురు రైతుల పేర్లు భూసేకరణ ఫైనల్ గెజిట్ జాబితాలో ఉన్నాయి కాబట్టి ఈ మార్కెట్ వ్యాల్యూలను కూడా పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని భూ నిర్వాసితులు గతంలో జరిగిన గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి ని వేడుకున్నారు. పరిహారం విషయం లో జాప్యం లేకుండా వెంటనే అందించాలని నిర్వాసితులు కోరుతున్నారు. తాజాగా పాతిన హద్దుల విషయంలో కూడా స్పష్టతనివ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో రాష్ట్ర గౌరవం..

**రైతు భద్రయ్యను సన్మానించిన ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలానికి చెందిన రైతు చిగురుపాటి భద్రయ్య ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వరి సాగు చేసి రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక స్టేట్ రైతురత్న అవార్డు అందుకొన్నారు. ఈ సందర్భంగా బుధవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సదరు రైతుకు అభినందనలు తెలిపారు. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు భద్రయ్యను ఘనంగా సన్మానించి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం రైతుల ఖర్చులను తగ్గిస్తూ ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రకృతి సేద్యం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు



పొందడం జిల్లా రైతులకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కరకగూడెం మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మండల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను సన్మానించిన ఎమ్మెల్యేకు రైతు భద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# మణుగూరు ఓసీ విస్తరణపై..

- భూ పత్రాల పరిశీలనకు హాజరుకావాలని నోటీసు..
- హాజరు కాకపోతే రికార్డుల ఆధారంగా చర్యలు..
- తహసీల్దార్ అద్దంకి నరేష్..

**మణుగూరు, మహా,:** సింగరేణి సంస్థకు చెందిన మణుగూరు ఓపెన్‌కాస్ట్ విస్తరణ పనుల నిమిత్తం తీర్లాపురం గ్రామంలో ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించబడినట్లు తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తిర్లాపురం గ్రామ పరిధిలో భూముల స్వాధీనం ప్రక్రియలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అండ్ భూ సేకరణ అధికారుల ఆదేశాల మేరకు గత 15 రోజులుగా భూములకు సంబంధించిన పత్రాల పరిశీలన కొనసాగుతున్నట్లు వెల్లడించారు.అయితే సర్వే చేయించుకున్న కొంతమంది భూస్వాములు తమ భూమి ప్రాంతంలో గానీ, గ్రామంలో గానీ అందుబాటులో లేరని అధికారులు గుర్తించారు. ఈ విషయమై గ్రామంలో పలుమార్లు టామ్‌టామ్ ద్వారా సమాచారాన్ని అందించినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. దీంతో సంబంధిత భూ నిరవాసితులు తమ వద్ద ఉన్న భూమికి సంబంధించిన సమస్త అసలు పత్రాలతో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి మూడు రోజులలోపు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.నిర్దిష్ట గడువులో హాజరు కాకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టబడతాయని తహసీల్దార్ నరేష్ హెచ్చరించారు. సంబంధిత భూస్వాములు ఈ ప్రకటనను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సమాజసేవలో ఎన్జీఓలు ముందుండాలి

- డాక్టర్స్ ఫర్ యు ఎన్జీఓ సహకారంతో హెచ్ సి ఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలు
- జనరల్ హాస్పిటల్ లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా మహా:** సమాజసేవలో ప్రతీఒక్కరూ ముందుండాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.డాక్టర్స్ ఫర్ యు ఎన్జీఓ సహకారంతో హెచ్ సి ఎల్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన అత్యాధునిక వైద్య పరికరాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూర్యాపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు అత్యాధునిక పరికరాలు అందించిన హెచ్సిఎల్ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు డొనేట్ చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ పరికరాలు రోగి సంరక్షణ మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని బాగా పెంచుతాయని ప్రస్తుత రోజుల్లో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకోలేని పేదవారికి ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక వైద్య పరికరాలు సమకూర్చుకోవడం వలన పేదవారికి వైద్యభారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వ



హాస్పిటల్స్ లో కూడ ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా వైద్యం లభిస్తుందనే నమ్మకం ప్రతి పేదవాడికి కలుగుతుందని తెలిపారు. దీనివల్ల సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగపడతాయని. హెచ్సిఎల్ వారి ఆలోచన వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ పట్ల నిబద్ధతను మరియు ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడతాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల అదనపు డి ఎం ఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. జయలత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అదనపు డి ఎం ఈ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. శ్రావణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ హెచ్ సి ఎల్ ఫౌండేషన్ అసోసియేట్ డైరెక్టర్ సీమి సూరి,డాక్టర్ చేతన తీర్థహల్లి, డాక్టర్ ప్రవీణ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు



## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**పరీక్షలకు 7గురు గైర్హాజరు**

**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనాయి. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలకు 516 మంది హాజరు కావల్సి ఉండగా 7గురు విద్యార్థులు గైర్హాజరుకావటంతో 509 మంది హాజరైనారు. మోడల్‌స్కూల్ సెంటర్‌లో ముగ్గురు, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో నల్గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 9 గంటల లోపే హాజరయ్యారు వారిని తనిఖీచేసిన అనంతరం పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్ర సమీపంలోని షాపులను మూసివేశారు.

## మణుగూరు పీవీ కాలనీ ఏరియాలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాయం..**

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని పీవీ కాలనీలో నిర్వహిస్తున్న రాలే స్కూటీ పంపిస్తున్నాను శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పదకొండవ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో కళకళలాడాయి. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంప్రదాయాలను పరిరక్షిస్తూ పండుగలను ఘనంగా నిర్వహించడం ఆనందదా



యకమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో స్వయంగా పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, గట్టయ్య, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్, కూనవరం వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, సుబ్బారెడ్డి, ఎస్ గణేష్‌రెడ్డి, జీవి, జీవరత్నం, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన పోడుదారులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

**పినపాక ఎమ్మెల్యే పాయం**

**బూర్గంపహాడ్ మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలో మోతే గ్రామపంచాయతీ చింతకుంట మరియు సారపాక గ్రామపంచాయతీ శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ గ్రామస్తులు మణుగూరు లోని ప్రజాభవన్లో ఎమ్మెల్యేని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. దశాబ్దాల తరబడి పోడు సాగు చేసుకుంటున్నామని ప్రతి సంవత్సరం ఫారెస్ట్ అధికారులు మా గ్రామాలకు వచ్చి మా భూములు లాక్కుంటామని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పోడు చేసుకున్న భూమికి కందకాలు తగ్గుతామని మమ్ములను బెదిరిస్తున్నారని ఎమ్మెల్యేకి తమ గోడు వెళ్ళబోసుకున్న ఆ రెండు గ్రామాల ఆదివాసి గిరిజనులు..వెంటనే స్పందించిన పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు సంబంధిత ఫారెస్ట్ అధికారులైన మణుగూరు ఎఫ్ డి ఓ మక్సుద్, మరియు అశ్వాపురం రేంజర్ ఉపేందర్ లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించి శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ చింతకుంట గ్రామాల పోడు సాగుదారులను



ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు తెలియజేశారు అలాగే కొత్తగా మళ్లీ సాగు చేస్తామని అడవులను నరికి ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెట్టొద్దని రెండు గ్రామాల ప్రజలకు సూచనలు చేసారు.అలాగే రెండు గ్రామాలను అనుసంధానం చేసే సుమారు 650 మీటర్ల గ్రావెల్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశించి నిధులు కూడా మంజూరు చేస్తామని ఆ గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఫారెస్ట్ అధికారులు, సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ మరియు రెండు గిరిజన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు...

## "మేమే ఇళ్లు ఇప్పిస్తాం"మని చెప్పే వారి మాటలను నమ్మి పత్రాలు అందజేయవద్దు

**19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ విజ్ఞప్తి**

**హుజూర్ నగర్ మహా:** హుజూర్ నగర్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం భాగంగా ప్రభుత్వం రామస్వామి గుట్ట సమీపంలో సింగిల్ బెడ్ రూమ్ లు కేటాయింపుకు చర్యలు తీసుకుంటోంది. ఇది మనందరికీ ఆనందకరమైన పరిణామని హుజూర్ నగర్ 19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ అన్నారు కానీ, ఈ సందర్భాన్ని కొందరు వ్యక్తులు ప్రజలను తప్పుదారి పట్టించి, మీ వద్ద ఉన్న ఇళ్ల దరఖాస్తు రశీదులు సేకరిస్తున్నారని సమాచారం అందింది. కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మీ అసలు రశీదులు లేదా ఇతర ధృవపత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యులకు ఇవ్వవద్దు."మేమే ఇళ్లు ఇప్పిస్తాం" అని చెప్పే వారి మాటలను నమ్మి పత్రాలు అంద



జేయవద్దు. ఇళ్ల కేటాయింపు పూర్తిగా ప్రభుత్వ అధికారులు మరియు వార్డు కౌన్సిలర్ల పర్యవేక్షణలో పారదర్శకంగా జరుగుతుంది.ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తే వెంటనే సంబంధిత తహశీల్దార్, ఆర్ డి ఓ కార్యాలయం లేదా మీ వార్డు కౌన్సిలర్‌ను సంప్రదించండి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పట్టణము లో 2160 ఇండ్లు సిద్ధంగా ఉన్నాయి. పట్టణంలో ఇండ్లు లేని కుటుంబాలకు లబ్ధి చేకూరిన తరువాతనే మండల ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోనున్నారని ఆయన తెలిపారు



**23వ వార్డులో ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకున్న కౌన్సిలర్ అట్లూరి మంజుల**

**హుజూర్ నగర్ మహా:** హుజూర్ నగర్ మున్సిపాలిటీ లోని 23వ వార్డు నందు కౌన్సిలర్ అట్లూరి మంజుల ప్రజలను కలిసి ఓటు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. 23 వార్డులో మొట్టమొదటి మహిళా కౌన్సిలర్ గా గెలిచి వార్డులో పర్యటించడంతో ప్రజలుపూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎన్టీఆర్ నగర్ కాలనీలో వీధిలైట్లు రెండు మూడు రోజుల్లో బాగు చేయిస్తానని నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా మున్సిపల్ అధికారులతో చర్చించి చర్యలుతీసుకుంటామన్నారు. రామస్వామి గట్టు వద్ద ఇండ్లకు 23వ వార్డు నుండి అర్హులైన వారికి ఇండ్లు అందేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో పిహోల్ మీపాల్,షేక్ సైదా,మధు,రాజేష్,పప్పు,మీరాబి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## భూదాన్ బాధితులకు కేటీఆర్ అండ

**కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి**

**కారేపల్లి, మహా :** ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూములలో నివాసం ఉంటున్న బాధితులకు అండగా బీఆరఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్) అండగా నిలుస్తున్నారని మాజీ దిశ కమిటీ సభ్యులు బీఆరఎస్ నాయకులు లాకావత్ లక్ష్మన్ అన్నారు. బుధవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ నిలువ నీడలేని పేదలు ప్రభుత్వ భూములలో ఇండ్లు కట్టుకోని నివసిస్తుంటే వారి ఆశలను చిదిమివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను నిర్ధక్షణంగా కూల్చివేసిందని విమర్శించారు. బాధితులను కలిసి వారికి అండగా నిలవటానికి కేటీఆర్ గురువారం ఖమ్మం రానున్నారని లక్ష్మన్ తెలిపారు. సింగరేణి మండల బీఆరఎస్ నాయకులు హాజరుకావాలని కోరారు.



## సోంపల్లి గ్రామ పంచాయితీలో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

**బూర్గంపహాడ్ మహా:** సోంపల్లి గ్రామ పంచాయితీలో ఎంపీడీవో జములారెడ్డి బుధవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామ పంచాయితీలో నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయితీ కార్యాలయం భవనం, ఇందిరమ్మ ఇళ్లు, కోళ్ల షెడ్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయితీ భవనం త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయితీ భవనం పూర్తి అయితే గ్రామ ప్రజలకు ఒకే చోట పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని, అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. నిర్మాణంలో నాణ్యత, పారదర్శకతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని లబ్దిదారులకు, అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని పటిష్టమైన గృహాలను నిర్మించుకోవాలని తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా అధికారుల పర్యవేక్షణ



ఉండాలని ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద నిర్మాణంలో ఉన్న కోళ్ల షెడ్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు లబ్దిదారుడు బర్ల వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. కోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం లభిస్తుందని, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి లక్ష్మి, ఉప సర్పంచ్ పండగ సౌజన్య, మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పంచాయితీ కార్యదర్శి భూక్య వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండగ వెంకటేశ్వర్లు, గాదె నర్సిరెడ్డి, వార్డు సభ్యులు కనుకు మోహన్రావు, కణితి తిరుపతి, సోడే ఆదిలక్ష్మి, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన స్నేహితుడికి, గెలిపించుటకు వెన్నంటే నడిచిన మిత్రులకు సన్మానం

**హుజూర్ నగర్ మహా:** హుజూర్ నగర్ మున్సిపల్ ఎలక్షన్స్ లో 19వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి పార్టీలకు అతీతంగా గెలుపొందిన వల్లపుదాసు కృష్ణకు,వెంట నడిచి గెలుపుకు కృషి చేసిన సైదా మేస్త్రి ,వాచ్ షాప్ రఫి కు 1998 10వ తరగతి కృష్ణ స్నేహితులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్నేహితులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాలకిరణ్ సుమన్ మాట్లాడుతూ తమ తోటి మిత్రుడు కృష్ణ విజయానికి సహకరించిన ముస్లిం మైనార్టీ సోదరులు,వార్డు ప్రజలందరికీ మా అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు కార్యక్రమంలో



జానీపాషా షఫి మరియు కృష్ణ స్నేహితులు నాగసైదులు, సైదులు, లింగస్వామి,సంజీవ్ రెడ్డి భాస్కర్, గురవయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## ఓపెన్‌కాస్ట్ గని విస్తరణపై.. సామాజిక–ఆర్థిక సర్వే గ్రామసభ

**రైతుల అభిప్రాయాల సేకరణ.. సభలో అధికారుల హామీలు..**




**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు ఓపెన్‌కాస్ట్ గని విస్తరణ ప్రాజెక్ట్ నిర్మాణ నేపథ్యంలో కొమ్ముగూడెం గ్రామంలో సామాజిక-ఆర్థిక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభను ఏర్పాటు చేసి, ప్రాజెక్ట్ విస్తరణ, ఎస్ డి సి, భూసేకరణ అధికారి కార్తీక్ భూసేకరణ ప్రక్రియపై గ్రామస్థులకు వివరించారు. ప్రాజెక్ట్ అవసరాలు, భూసేకరణ చట్టాల ప్రకారం చేపట్టే చర్యలను వివరించారు. భూ యజమానులకు న్యాయపరమైన పరిహారం, పునరావాస అంశాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమలు చేస్తామని తెలిపారు. తహశీల్దార్ అద్దంకి నరేష్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూములకు సంబంధించిన పత్రాలను సమర్పించాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రాజెక్ట్ అధికారిగా ఇ శ్రీనివాస్ మాట్లాడుతూ విస్తరణతో ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ఎస్వోటీ జీఎం శ్రీనివాస చారి ప్రాజెక్ట్ సాంకేతిక అంశాలను వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ గ్రామసభలో రైతులు తమ అభ్యంతరాలు, సూచనలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి, రెవెన్యూ శాఖల అధికారులు, గ్రామస్థులు, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు సర్వే అనంతరం తగిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు.

## మోదీ గృహాలు అని చెప్పే ధైర్యం ఎమ్మెల్యే కుందా..

- ఆత్మ చైర్మన్ సంతోష్ రావు
- ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడి గృహ ప్రవేశానికి హాజరు

**ఆదిలాబాద్ :** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన ఇందిరమ్మ ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తున్నట్టుగా స్థానిక ఎమ్మెల్యే బీజేపీ నాయకులు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని ఆత్మకమిటి చైర్మన్ సంతోష్ రావు అన్నారు. బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్ గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు కళ్యాణం లక్ష్మి రాజన్నల నూతన గృహ ప్రవేశ వేడుకలకు ఆయన హాజరై అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తరపున దంపతులకు కానుకను బహుకరించారు. కంది శ్రీనివాస రెడ్డి కృషితో యాపల్ గూడ గ్రామానికి 110 ఇండ్లు మంజూరు అయినట్టు తెలిపారు. బీజేపీ నాయకులు వీటిని కేంద్రం ఇస్తు



న్నట్టుగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. కేంద్రమే ఇస్తే వీటిని వాజ్ పాయి గృహమనో నరేంద్ర మోదీ గృహమనో చెప్పుకునే దమ్ము ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు ఎందుకు లేదని సవాల్ విసురుతున్నానన్నారు. నిరుపేదల సొంతింటి కల సాకారం చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులు అల్చెట్టి నాగన్న, మామిల్ల భూమయ్య,సార్ల సత్యనారాయణ, దాసరి ఆశన్న,అరవింద్, అఫ్రోజ్ పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన బూర్గంపాడు ఎస్సై మేడా ప్రసాద్

**బూర్గంపహాడ్ మహా :** బుధవారం నుండి ప్రారంబామైన ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరీక్ష కేంద్రాన్ని ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించారు. పరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ చిన్యా మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి వసతి, వైద్య సదుపాయం కల్పించడం జరిగిందని ఎస్ఐ కు తెలిపారు.



## సిఎంఆర్ ధాన్యంలో భారీ గోల్‌మాల్ మిలర్ల అరెస్ట్..

- రూ.43 కోట్ల ప్రభుత్వ ధనం స్వాహా..
- ప్రధాన నిందితులు కందుకూరి మహేందర్ దంపతుల అరెస్టు..
- మూడు రైస్ మిల్లుల ద్వారా అక్రమాలు
- వివరాలు వెల్లడించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్..




**నల్గొండ మహా :** ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (సీఎంఆర్) అందించకుండా కోట్లాది రూపాయల విలువైన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన భారీ కుంభకోణాన్ని నల్గొండ పోలీసులు ఛేదించారు. సుమారు రూ.43 కోట్ల మేర నష్టం కలిగించిన ఈ కేసులో ప్రధాన నిందితులు కందుకూరి మహేందర్, ఆయన భార్య పద్మలను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ కేసు వివరాలను వెల్లడించారు.202223 రబీ సీజన్‌కు సంబంధించి జిల్లాలోని సుమాంజలి పార్ బాయిల్డ్ (అర్జాలబావి), వరలక్ష్మి పార్ బాయిల్డ్ (చిట్యాల), మనోహర ఆగ్రో ఫుడ్స్ (మునుగోడు) మిల్లుల నిర్వాహకులు ప్రభుత్వంతో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఐకేపీ, ప్యాక్స్ సెంటర్ల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి బియ్యం అప్పగించాల్సి ఉంది. అయితే ఈ మూడు మిల్లుల్లో ప్రధాన పాత్రధారిగా ఉన్న కందుకూరి మహేందర్, ప్రభుత్వానికి బియ్యం అందించకుండా మొత్తం 13,170 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అక్రమంగా బహిరంగ మార్కెట్లో విక్రయించి సొమ్ము చేసుకున్నారు.మిల్లుల వారీగా జరిగిన నష్టం..సుమాంజలి మిల్లు, రూ. 22 కోట్లు, వరలక్ష్మి మిల్లు రూ. 19.33 కోట్లు,మనోహర మిల్లు రూ. 1.47 కోట్లు కొల్లగొట్టి తప్పించుకు తిరుగుతున్నారని ఎస్పీ తెలిపారు.

**నల్గొండ శివార్లలో అరెస్టు...**

సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ఎస్పీ ఆదేశాలతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నల్గొండ మండలం దోమలపల్లి గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ. 1.09 లక్షల నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక బెలెనో కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు,ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న మాశెట్టి రాధాకృష్ణ, మేడం కృష్ణమూర్తి, ఇడుకుళ్ళ దామోదర్, కందుకూరి రవికుమార్, బూరుగు బాలకృష్ణ పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పోలీసులు వెల్లడించారు. నిందితులపై నల్గొండ రూరల్, చిట్యాల, మునుగోడు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయని ఈ కేసును ఛేదించిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, సీఐలు రాఘవరావు, నాగరాజు, ఎస్సై సైదాబాబు మరియు ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## పోలీసుల నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు..

- ప్రగతి కళాశాల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ శరత్ చంద్ర పవార్..
- కేంద్రాల వద్ద 163 (144) సెక్షన్ అమలు
- జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు బంద్..
- మార్చి 18 వరకు పటిష్ట బందోబస్తు..




**నల్లగొండ మహా :** జిల్లాలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా పారదర్శకంగా జరిగేలా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. పట్టణ కేంద్రంలోని ప్రగతి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షల నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘాను ఆయన స్వయంగా పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనలను కఠినతరం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్ 163 (పాత 144 సెక్షన్) అమలులో ఉంటుందని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు. పరీక్షలు జరిగే సమయంలో కేంద్రాల పరిధిలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. వీటిని ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాల వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను తీసుకురాకూడదని సూచించారు.మార్చి 18 వరకు జరిగే ఈ పరీక్షల కాలంలో ప్రతి కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు, మొబైల్ పెట్రోలింగ్ మరియు ప్రత్యేక నిఘా బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తాయని ఎస్పీ వివరించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అవాంఛనీయ సంఘటనలు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఇంటర్ పరీక్షలు షురూ

**నల్లగొండ మహా :** జిల్లావ్యాప్తంగా బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మికంగా రంగంలోకి దిగారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు, పరీక్ష గదుల్లో సౌకర్యాలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కనీస సౌకర్యాల కల్పన విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తెచ్చుకునే పుస్తకాలు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల భద్రత కోసం ప్రతి కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్ సౌకర్యం నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ల నుండి ప్రశ్నపత్రాల తరలింపు, తిరిగి జవాబు పత్రాల డిపాజిట్ ప్రక్రియ పూర్తి పోలీస్ బందోబస్తు మధ్య పకడ్బందీగా జరగాలని డీఐఈఓ (DIEO) దశ్రు నాయక్‌ను ఆదేశించారు.మార్చి 18 వరకు జరగనున్న ఈ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం (జనరల్, ఒకేషనల్) కలిపి మొత్తం 27,018 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉంది. మొదటి రోజు పరీక్షకు జిల్లావ్యాప్తంగా 97 శాతం హాజరు నమోదైనట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు లేదా తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ (1800 425 1442) కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు



## బీఆర్ఎస్ హయాంలోనే దోపిడి -అడ్డి భోజారెడ్డి

**డీసీసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో ధ్వజం**

**ఆదిలాబాద్ మహా:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందని డీసీసీబీ మాజీ ఛైర్మన్ అడ్డి భోజరెడ్డి విమర్శించారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీయం రేవంత్ రెడ్డి పై నిన్న కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. బాల్క సుమన్ మంత్రి వివేక్ కాన్వాయ్ పై దాడి చేసినందుకే అరెస్ట్ అయ్యారని గుర్తు చేశారు . ఆయనను పరామర్శించేందుకు రోజు బీఆర్ఎస్ నాయకులు రావడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. బీఆర్ఎస్ ను అణచివేసే ధోరణి సీయం కు లేదన్నారు. అదే ఉంటే ఈ పాటికే కేసీఆర్ , హరీష్ రావు , కేటీఆర్ జైల్లో ఉండేవారన్నారు.అధికారంలో లేమన్న అక్కసుతోనే బీఆర్ఎస్ నాయకులు నోరు పారేసుకుంటున్నారని విమర్శించారు. వచ్చే 20 ఏళ్లూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా నియమ నిబంధనలపై అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం..
- హాల్‌టికెట్లు ఆపితే ప్రైవేటు పాఠశాలలపై చర్యలు..
- 109 కేంద్రాల్లో 19,835 మంది విద్యార్థులు..



**నల్గొండ మహా :** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు (CS), డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు (DO), ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

**109 పరీక్షా కేంద్రాల ఏర్పాటు..**

ఈ ఏడాది జిల్లాలో మొత్తం 19,835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 106 రెగ్యులర్, 3 ప్రైవేటు కలిపి మొత్తం 109 కేంద్రాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. పరీక్షల పారదర్శకత కోసం ప్రతి కేంద్రంలోనూ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పెషల్ స్క్వాడ్ బృందాలతో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు..**

పరీక్షల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. ఫీజుల పేరుతో ఏవైనా ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల హాల్‌టికెట్లు ఆపితే సదరు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్రాల్లో వెలుతురు, ఫ్యాన్లు, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి. ప్రతి కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఉండాలి. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలను కేంద్రంలోకి అనుమతించకూడదు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (పాత 144) సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు.పరీక్షల కోసం డీఈఓ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. తహశీల్దార్లు, మున్సిపల్ అధికారులు తరచూ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి జిల్లాకు మంచి ఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఉచిత వైద్య సేవలు..

- రేపు 18వ డివిజన్‌లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్..
- వైద్య పరీక్షలపై 40 శాతం రాయితీ..
- డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఆలకుంట్ల దంపతులు..



**నల్గొండ టౌన్ మహా :** నల్గొండ పట్టణంలోని 18వ డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీరాణి, పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం (ఫిబ్రవరి 26) భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. జనని మల్టీ స్పెషాలిటీ మరియు రిహాబిలిటేషన్ సెంటర్ వారి సౌజన్యంతో 18వ డివిజన్ ప్రజల ఆరోగ్యం కోసం ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరం గురువారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఆలకుంట్ల ఝాన్సీరాణి నాగరత్నం రాజు నివాసం వద్ద కొనసాగుతుందని ఈ శిబిరంలో సుమారు ఏడుగురు నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు ఉచిత కన్సల్టేషన్ అందిస్తారు.

**అందుబాటులో ఉండే వైద్యులు వీరే..**

జనరల్ మెడిసిన్ (డా. కె. సుధాకర్), క్రిటికల్ కేర్ (డా. నవీన్ కుమార్), లాప్రోస్కోపిక్ సర్జరీ (డా. చ. రవికిరణ్), స్త్రీ ప్రసూతి వైద్యం (డా. ఆర్. భార్గవి), ఎముకలుకీళ్ళ వ్యాధులు (డా. ఎన్. నాగరాజు), ఈఎన్‌టీ (డా. చ. శ్వేత), న్యూరో (డా. జి. బాలాజీ) వంటి విభాగాల్లో నిష్ణాతులైన వైద్యులు వైద్య సలహాలు అందిస్తారని ఈ శిబిరంలో పాల్గొన్న వారికి తదుపరి ఒక నెల వరకు ఉచిత కన్సల్టేషన్‌తో పాటు, రక్త మరియు మూత్ర పరీక్షల పైన 40 శాతం మేర రాయితీ కల్పిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. విష జ్వరాలు, పాముకాటు, తేలుకాటు వంటి అత్యవసర కేసులకు కూడా ఈ శిబిరంలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. 18వ డివిజన్ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9494460050 హెల్ప్ లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.



## మున్సిపల్ చైర్ పర్సన్ కు బీజేపీ కౌన్సిలర్ల అభినందనలు

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్‌లను బీజేపీ కౌన్సిలర్లు కలిసారు. బుధవారం అనూష నివాసాన్ని సందర్శించిన కౌన్సిలర్లకు ఆమె సాదర స్వాగతం పలికారు. చైర్ పర్సన్ కా ఎన్నికైనందుకు అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.ఆదిలాబాద్ పట్టణాభివృద్ధికి తనకు తోడ్పాటునందించాలని కోరారు. అంతా కలిసి మున్సిపల్ ను డెవలప్ చేసుకుందామన్నారు.

## భూనిర్వాసితులకు న్యాయం జరగాలి

**కెకె ఓపెన్ కాస్ట్ లో ఉద్యోగాల కొరకు ధర్నా**

**బెల్లంపల్లి ,మహా:** సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (కేకే ఓ సి పి) ఉపరితల గని ఏర్పాటు కోసం భూములను కోల్పోయిన భూరివాసులకు భూములను కోల్పోయిన భూనిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ధర్నా నిర్వహించారు. కేకే ఓసిపి కాసిపేట మండలంలోని దుబ్బగూడెం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉపరితల గని తో వ్యవసాయ భూములతో పాటు ఇండ్లను సైతం కోల్పోయి నిర్వాసితులైన వారి కి నేటికీ సింగరేణి యాజమాన్యం ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రత్నం ప్రదీప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సింగరేణి ముంపుకు గురైన భూములు స్వాధీనం చేసుకొని భూములు కోల్పోయిన భూ నిర్వసితులను తీవ్ర నిరాశకు గురి* చేస్తున్నారని తన దృష్టికి రావడంతో వెంటనే స్పందించి భూనిర్వాసితులకు మద్దతుగా ఆయన నిరసన కార్యక్రమంలో



పాల్గొన్నారు. ఆయనతోపాటు పలువురు మండల కాంగ్రెస్ నాయకులు, భూములు కోల్పోయిన భూ నిర్వసితులతో ఓపెన్ కాస్ట్ లో విధుల సమయంలో వాహనల రాక పోకలను నిలిపివేసి భారీ ఎత్తున ధర్నా చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అవకాశం కల్పించాలనేదే మొదటి ప్రాధాన్యతని ఓపెన్ కాస్ట్ లో భూములు కోల్పోయిన భూ నిర్వసితులకు ఎలాంటి న్యాయం జరగడం లేదని సింగరేణి యాజమాన్యం దీనికి పూర్తి బాధ్యత వహించాలని ఓపెన్ కాస్ట్ లో కంపెనీలు మారడంతోనే ఇంతకు ముందు ఉద్యోగాలు చేసిన కార్మికులను విధుల నుండి తొలగించి అన్యాయం చేశారని పేర్కొన్నారు.

## ఇంటర్ వార్షిక పరీక్షలకు ఎలాంటి లోటు లేదు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఎలాంటి లోటు లేదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం అల్ఫోర్స్ జూనియర్ కళాశాల, వేంపల్లి ప్రాంతంలోని ఎస్. ఆర్. ఆర్. కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి ఇంటర్మీడియట్ పరీక్షల గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 25 నుండి మార్చి 16 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రథమ సంవత్సరంలో జనరల్ లో 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించినట్లు వివరించారు. పరీక్షలను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని, పరీక్ష సమయంలో 163 బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, హాజీపూర్ మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ తొలిరోజు పరీక్ష

**కేంద్రాల్లో కలెక్టర్ ఎస్పీ తనిఖీలు**

**ఆదిలాబాద్ మహా:** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, జిల్లా కేంద్రంలోని తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ నివాస జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు పరీక్షకు మొత్తం 9,396 మంది విద్యార్థులకు గాను, 8,839 మంది హాజరయ్యారని, 557 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలన్నారు. తాగునీరు, వెలుతురు, విద్యార్థులు కూర్చోవడానికి సరైన బెంచీలు ఉన్నాయా లేదా అని స్వయంగా పరిశీలించారు. అత్యవసర సేవల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనల అమలులో ఎటువంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలన్నారు . అనధికార వ్యక్తులు కేంద్రం పరిసరాల్లోకి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా గదుల్లో సిసి కెమెరాల పనితీరును పరిశీలించిన ఆయన, నిరంతరం రికార్డింగ్ జరిగేలా చూడాలన్నారు. సమయపాలన విషయంలో విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు కొనసాగించాలని ఎస్పీకి సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, శిక్షణ ఐపీఎస్ రాహుల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్లగొండలో రూ.193 కోట్ల సీఎంఆర్ కుంభకోణం..

- ధాన్యాన్ని మెక్కిన పందికొక్కులు మిలర్లే..
- ఏడేళ్లుగా సర్కారు ధాన్యం స్వాహా ఆ తర్వాత జంప్..
- మిల్లర్ల వెనుక అండగా రాజకీయ బినామీ 'పెద్దలు'?
- వందల కోట్లు దోచుకుని సినిమాలు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు..
- మంత్రి ఉత్తమ్ సొంత జిల్లాలో ఇంత జరుగుతున్నా మౌనమేల?



**నల్గొండ మహా బ్యూరో :** బ్యాంక్ లోను కొట్టు.. రైస్ మిల్లు పెట్టు.. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పట్టు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పుడు ఇదే నాయ ట్రెండ్. పేరుకేమో బియ్యం బిల్లు.. కానీ లోపల జరిగేది కోట్లాది రూపాయల భారీ స్కామ్! ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్లులు ఉన్న జిల్లాగా పేరుగాంచిన నల్లగొండ ఇప్పుడు ప్రభుత్వ సొమ్మును కాజేయడంలో 'కింగ్ మేకర్'గా మారింది. ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన మిల్లర్లు ఏకంగా 'బియ్యం'నే మెక్కేస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతున్నారు.

**ఏడు మిల్లులు రూ.193 కోట్ల స్వాహా..**

202223 సంవత్సరానికి సంబంధించి పౌరసరఫరాల శాఖ కేటాయించిన ధాన్యాన్ని ఏడు మిల్లులు అక్రమంగా విక్రయించుకున్నాయి. మిలర్లే పందికొక్కులుగా మారి స్వాహా చేసిన ధాన్యం.. 58,955 మెట్రిక్ టన్నులు, నష్టం విలువ రూ. 193 కోట్లకు పైమాటే!అక్రమాలకు పాల్పడ్డ ఆ మిల్లులు ఇవే.. వరలక్ష్మి పారాబాయిల్డ్ (చిట్యాల), చాముండేశ్వరి (కేతేపల్లి), మురళీ మనోహర్ (మునుగోడు), రామలక్ష్మణ్, కనక మహాలక్ష్మి, సుమాంజలి, గౌతమి ఇండస్ట్రీస్ (నల్లగొండ).ఏడాది క్రితం ప్రభుత్వం ఈ మిల్లుల్లో ధాన్యాన్ని వేలం వేసి అధికారులు వెళ్లి చూస్తే అక్కడ ధాన్యం మాయమైంది. ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి గుట్టుచప్పుడు కాకుండా కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకున్నారని అధికారుల విచారణలో తేలింది.

**రాజకీయ బినామీ పెద్దలే సూత్రధారులా?**

ఈ భారీ కుంభకోణం వెనుక రాజకీయ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు నేతలకు బినామీలుగా మారిన మిల్లర్లు,ప్రజాధనాన్ని కొల్లగొట్టి హైదరాబాద్ శివార్లలో రియల్ ఎస్టేట్ వెంచర్లు, సినిమాల్లో పెట్టుబడులు పెట్టారని దోచుకున్న సొమ్మును ఆస్తుల మార్టిగేజ్ పేరుతో రూ. 20 వడ్డీలకు తిప్పుతూ కోట్లు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సాక్షాత్తూ 'పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి' సొంత జిల్లాలోనే ఈ స్కామ్ జరగడం గమనార్హం.

**అధికారులు, ప్రజాప్రతినిధుల మౌనం ఆంతర్యమేమిటి?**

సామాన్యుడు బ్యాంకులో పది రూపాయల అప్పు అడిగితే వంద ష్యూరిటీలు అడిగే అధికారులు ఎలాంటి గ్యారెంటీ లేకుండా మిల్లర్లకు వందల కోట్ల ధాన్యం ఏ ప్రాతిపదికన అప్పగించారని జనం ప్రశ్నిస్తున్నారు. లేని ధాన్యానికి నకిలీ ట్రక్ షీట్లు సృష్టించి కోట్లు దండుకుంటున్నారని,ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకే ధాన్యం తెచ్చి ప్రభుత్వానికి అంటగడుతున్నారు. నాన్ బెయిలబుల్ కేసులు పెట్టామని చెబుతున్న అధికారులు.. రికవరీ సంగతి మాత్రం గాలికొదిలేశారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ కేవలం కాగితాలకే పరిమితమైందా? అధికారుల వాటాలు అందితే స్కామ్‌లు పట్టవా? అని పౌర సమాజం నిలదీస్తోంది.ప్రభుత్వ సొమ్మును తరాలకు సరిపడా వెనకేసుకున్న ఈ అక్రమార్కులపై ఇప్పటికైనా ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందో లేదో వేచి చూడాలి.

## డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపు..
- పాఠశాలలు, హాస్టళ్ల వద్ద గట్టి నిఘా ఉంచాలి..
- 15 రోజుల్లో జిల్లా కేంద్రంలో డి-అడిక్షన్ సెంటర్..
- ఈ-సిగరెట్లపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ శరత్ చంద్ర పవార్..



**నల్గొండ టౌన్ మహా :** జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి "మత్తు పదార్థాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ" సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.

**హాస్టళ్లు, పాఠశాలలపై ప్రత్యేక దృష్టి..**

ముఖ్యంగా విద్యాసంస్థలు, హాస్టళ్ల పరిసరాల్లో మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ అధికారులు తమ పరిధిలోని హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పాఠశాలల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాల్లో ఈ అంశంపై చర్చించాలని ఆదేశించారు.కలెక్టర్ జారీ చేసిన కీలక ఆదేశాలు.. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో మరో 15 రోజుల్లోగా మాదకద్రవ్యాల విముక్తి కేంద్రాన్ని (డిఅడిక్షన్ సెంటర్) ఏర్పాటు చేయాలి.సరిహద్దు చెక్ పోస్టుల వద్ద నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి గంజాయి రవాణా సాగు కాకుండా చూడాలి. ఎన్జీఓల సహకారంతో మత్తుకు బానిసైన వారికి సరైన కౌన్సిలింగ్ నిర్వహించాలి. మున్సిపాలిటీల్లోని డిజిటల్ బోర్డుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలి.

**ఈ-సిగరెట్లపై నిఘా ఎస్పీ..**

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు ముమ్మరంగా దాడులు నిర్వహిస్తూనే వినియోగదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. 2024లో 400 మందికి, 2025లో 450 మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈసిగరెట్లు కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొన్ని మందుల దుకాణాల్లో మత్తు మాత్రలు విక్రయిస్తున్నట్లు సమాచారం ఉందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, ఎక్సైజ్, వైద్యారోగ్య, విద్యాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# 10 లక్షల రూపాయలకే మహిళ సమైక్య భవన నిర్మాణం భూమిపూజ

**నాగసన్పల్లి గ్రామ సర్పంచ్ రవికుమార్**



**సంగారెడ్డి ప్రతినిధి : మహా :** నగ్సన్ పల్లి గ్రామంలో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ లక్షల రూపాయలుచేమహిళ డ్వాక్రా సమైక్య భవన నిర్మాణం కొరకు సర్పంచ్ కాశీపురం రవికుమార్ భూమి పూజ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క నిధులు NREGS ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ఈ యొక్క నిధులతో డ్వాక్రా గ్రూప్ మహిళా సమైక్య భావన నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని. గ్రామంలో అభివృద్ధి విషయంలో సభ్యులు అందరూ కూడా పార్టీలకతీతంగా కలిసి రావాలని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష మరియు గ్రామ ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రవి, లత, సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నరసింహా గౌడ్, మరియు మాజీ సర్పంచ్ మరియు మాజీ ఉపసర్పంచ్ మరియు గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ డ్వాక్రా మహిళలు మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు, గ్రామం మహిళాలు తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే..



**సంగారెడ్డి ప్రతినిధి: మహా :** నియోజకవర్గ పరిధిలో బుధవారం నాడు జరిగిన పలు వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే వారి పార్టీ శ్రేణులు సంగారెడ్డి జిల్లా నియోజకవర్గం సంగారెడ్డి మల్కాపూర్ X రోడ్ CN గార్డెన్స్. సదాశివా పేట్ మద్దికుంట X రోడ్ కింగ్ గార్డెన్స్ కంది మండలం తునికల తండా లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదవు వరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి : మహా :** పట్టణంలో నీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన అనిమిశెట్టి సుకుమార్ కుమారుడు శశికిరణ్ లాస్య ల వివాహ వేడుకల్లో స్థానిక సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి శ్రేణులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకల్లో పార్టీ పట్టణ మల్లన్న. పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్. కోడూరు అంజయ్య. విద్యాసాగర్ రెడ్డి. సిహెచ్ సత్యనారాయణ. అనిమిశెట్టి జయప్రకాష్. కృష్ణ తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేస్తే మరో పదేళ్లు కాంగ్రెస్ దే అధికారం

**సంగిశెట్టి క్రిస్టఫర్**

**మలిదశ ఉద్యమకారుడు**

**భువనగిరి, మహా:** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులకు ప్రభుత్వమిచ్చిన హామీలు 250 గజాలు ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించి అమలు చేసినట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం మరో 10 ఏళ్లు అధికారంలో ఉండడం ఖాయమని మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్అన్నారు ప్రాణాలకు తెగించి రబ్బర్ బుల్లెట్లకు బెదరకుండా జైలు జీవితాలను అనుభవించి రాష్ట్రాన్ని సాధిస్తే గత పది సంవత్సరాల కాలంలో ఉద్యమకారులను మోసం చేసిన గత ప్రభుత్వాన్ని ఉద్యమకారులు ఇంటికి పంపించడం జరిగిందన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పి నిన్నగాక మొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నెలలోనే హామీల అమలు చేస్తామని చెప్పడం సంతోషమ కానీ కాలయాపన చేయకుండా వెంటనే హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం జైలులో ఆయుర్వేద గ్రామం, కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్ ప్రారంభం



**కుషాయిగూడ, మహా :** ఖైదీల సంక్షేమం, పునరావాసం మరియు నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా చెర్లపల్లి ఖైదీల వ్యవసాయ కాలనీ (పీఏసీ)లో ఆయుర్వేద గ్రామం, కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్‌ను జైళ్ళ శాఖ డీజీ సౌమ్య మిశ్రా ప్రారంభించారు. ఆరు సంవత్సరాల విరామం అనంతరం పీఏసీలో ఆయుర్వేద గ్రామాన్ని పునః ప్రారంభించారు. జైలు శాఖ ఆధ్వర్యంలో ఇది రెండో ఆయుర్వేద గ్రామం. మొదటిది సికాలో ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతోంది. జైలు పరిశ్రమల చరిత్రలో తొలిసారిగా ఏర్పాటు చేసిన కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్ కూడా ఇదే సందర్భంలో ప్రారంభమైంది. ఖైదీలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విడుదల అనంతరం స్వయం ఉపాధికి దారి చూపడం ఈ యూనిట్ లక్ష్యం. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుర్వేద గ్రామం తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించే మోడల్ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని తెలిపారు. అసలైన ఆయుర్వేద చికిత్సలు, థెరపీలు నామమాత్రపు చార్జీలతో అందుబాటులో ఉంటాయని చెప్పారు. దీని ద్వారా జైలు వ్యవస్థ, సమాజం మధ్య అనుబంధం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఖైదీలకు అర్హత కలిగిన నిపుణుల పర్యవేక్షణలో ఆయుర్వేద చికిత్సలు, వెల్‌నెస్ సేవలపై వ్యవస్థీకృత శిక్షణ అందించనున్నారు. శిక్షణ అనంతరం సర్టిఫైడ్ నైపుణ్యాలు సాధించి విడుదల తర్వాత ఉపాధి అవకాశాలు పొందే విధంగా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు, శిక్షణ పొందిన థెరపిస్టులు కేంద్రంలో సేవలు అందిస్తున్నారు. కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్‌లో సంప్రదాయ పద్ధతిలో, రసాయనాలు లేకుండా నూనెల తయారీ జరుగుతుంది. అధిక ఉష్ణోగ్రతలు వినియోగించకుండా తయారు చేయడం వల్ల పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన కొవ్వు ఆమ్లాలు నిల్వ ఉంటాయి. ఆరోగ్య చైతన్యం పెరుగుతున్న నేపథ్యంలో కోల్డ్ ప్రెస్ నూనెలకు మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతున్నది. ఈ యూనిట్ ద్వారా ఖైదీలకు నూనెల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, పరిశుభ్రత నిర్వహణ, నాణ్యత నియంత్రణ అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ రెండు కార్యక్రమాల ద్వారా జైలు శాఖలో సంస్కరణలు, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, స్వయం సమృద్ధి, అర్థవంతమైన పునరావాసంపై ప్రభుత్వం చూపుతున్న దృష్టి స్పష్టమవుతోంది. కార్యక్రమంలో డీఐజీ హైదరాబాద్ రేంజ్ డా. డి. శ్రీనివాస్, డీఐజీ వరంగల్ రేంజ్ ఎం. సంపత్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎస్.ఎం. ఖాలిద్ అక్తర్, పీఏసీ చెర్లపల్లి సూపరింటెండెంట్ డి. భారత్, సీపీ చెర్లపల్లి సూపరింటెండెంట్ జి. ప్రమోద్, ఆయుర్వేద వైద్యులు డా. వై.బి. రమేష్, డా. ఎం. గౌతమ్, డీఎస్ జైల్స్ డి. కాళిదాస్, కె. శ్రీమన్ రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా బోరు బావులు తవ్వితే కఠిన చర్యలు

- **కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్**
- **అక్రమంగా బోర్ తవ్వకం 50 వేల జరిమానా అని హెచ్చరిక**

**కుషాయిగూడ, మహా :** కాప్రా మండల పరిధిలో అనుమతులు లేకుండా బోరు బావులు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. జవహర్ నగర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బోరు వేస్తుండగా రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. బోరు బండి యజమానికి 50వేల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ మాట్లాడుతూ మండల పరిధిలో అక్రమంగా బోర్ల తవ్వకాలు చేపడితే సహించేది లేదన్నారు. రానున్న వేసవికాలం దృష్ట్యా బోరు తవ్వకాలపై నిఘా పెట్టి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకుని బోరు బావులు తవ్వుకోవాలని ఆయన తెలిపారు.

## చిత్తాపురం నుండి గోపరాజుపల్లి వరకు రోడ్డు వెడల్పు చేపట్టాలి

**సిపిఎం సీనియర్ నాయకులు**

**గాజుల ఆంజనేయులు**



**వలిగొండ, మహా:** భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే రోజుల్లో ఇబ్బందులను అధిగమించేందుకు రోడ్డు వెడల్పు చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులుఅన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండలంలోని చిత్తాపురం గ్రామం నుండి గోపరాజుపల్లి వరకు దాదాపు 33 ఫీట్ల నక్ష రోడ్డు ఉండేది . కాలక్రమేనా అది కాస్త 12 నుండి 13 ఫీట్ల వరకే పరిమితమైంది. దీనివల్ల రవాణా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడడంతో రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేపించి రోడ్డుపై రెండు వాహనాలు వెళ్లే విధంగా రోడ్డు వెడల్పు చేయాలని ఆయన కోరారు. అధికారులు స్పందించని పక్షంలో రెండు గ్రామాల ప్రజలను సమీకరించిఅన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు

## నందికంది గ్రామ వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




**సంగారెడ్డి ప్రతినిధి :మహా:** సదాశివపేట్ మండలం నందికంది వాగులో బుధవారం ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కొట్టుకోచినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సదాశివపేట సిఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అందాజ 35 నుండి 45 సంవత్సరాలు కలిగి ఉంటాడు. అతని శరీరంపై ఒక బ్లూ కలర్ ఫుల్ డ్రాయర్, నడుముకు ఎర్రని మూలదారం మరియు ఎడమకాలుకు నల్లని దారం కలదు. ఎవరైనా ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టినచో వెంటనే సదాశివపేట పోలీసు వారికి సంప్రదించగలరు.

# ప్రభుత్వ విద్యాలయాలు.... అభివృద్ధికి హేతువులు

- **పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయం**
- **జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్**

**కుషాయిగూడ, మహా :** ప్రభుత్వ విద్యాలయాలు విద్యార్థుల అభివృద్ధికి హేతువులని పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయమని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను బుధవారం మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పరీక్ష గణితులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వ విద్యాలయాలు విద్యార్థుల అభివృద్ధికి హేతువులు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని తద్వారా విద్యార్థుల్లో నైపుణ్యంతో పాటు మెలుకువలు పెంపొందించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు, నైపుణ్య శిక్షణతో విద్యను అందిస్తారని నైపుణ్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పెద్దపీట వేస్తారన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే అభ్యసనం ఉత్తమంగా తీర్చిదిద్ద బడుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆణిముత్యాల పేరిట పదివేల రూపాయలు నగదు బహుమతిని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోట శ్రీనాథ్ గుప్తా, గద్దమీద విజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖాజా మొయినుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు

# ఔట్సోర్సింగ్ ఉద్యోగి హఠాన్మరణం....



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిజినపల్లికి చెందిన బింగి వెంకటేష్ (35)సం.లు మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆకస్మికంగా హఠాన్మరణం చెందాడు. అతని అకాల మృతికి మెడికల్ కళాశాల వైద్యులు,సహా ఉద్యోగులు, ఇతర వైద్య సిబ్బంది,మరియు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్యులు,సహ ఉద్యోగులు ఇతర సిబ్బంది నివాళులు అర్పించారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# కుమ్మెర ఘటన మాటలకు అందని మహావిషాదం

- **నిందితులకు అండగా నిలిచిన రాజకీయ నాయకుల పై కేసులు పెట్టాలి**
- **దేవుడి దర్శనం కోసం వస్తే రజక కుటుంబం పై దాడి చేస్తారా**
- **భర్తను వదలాలని బిడ్డను పాదాల వద్ద పెడితే తన్ని చంపుతారా**
- **మహేంద్ర నాథ్ పుట్టిన పై ఇంతటి దుర్మార్గమా**
- **పసికందును చంపిన మానవ మృగాలకు శిక్ష పడాలి**
- **అధికార పార్టీకి తొత్తులుగా పోలీసులు**
- **పోలీసు డ్రెస్సుకు గౌరవం లేకుండా చేస్తున్నారు**
- **అంబేద్కర్ బొమ్మ సాక్షిగా న్యాయం కోరుతున్న కుటుంబానికి అన్యాయమే**
- **నిందితులను అరెస్టు చేయకపోతే అసెంబ్లీలో నిలదీస్తాం**
- **బాధితులు ఫిర్యాదు చేస్తే వారిపైనే కేసులు పెడతారా**
- **కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబం పై దాడి మాయని మచ్చ**
- **కుమ్మెర బాధితుల పరామర్శలో కేటీఆర్**



**నాగర్ కర్నూల్ జిల్లా మహా :** నాగర్ కర్నూల్ కుమ్మెర లో జరిగిన ఘటన మాటలకు అందని మహా విషాదమని...రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై అసెంబ్లీ సాక్షిగా నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కుమ్మెర ఘటనలు రెండు నెలల చిన్నారిని కోల్పోయిన కుటుంబం చేస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం కేటీఆర్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించిన విషయాలను బాధితులు చంద్రకళ, గణేష్, మౌనిక లను అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని న్యాయం జరిగే వరకు పోరాడుతామని కేటీఆర్ భరోసా అందించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర మల్లన్న జాతరలో దర్శనం కోరిన చంద్రకళ కుటుంబాన్ని అధికారం,రాజకీయ అహం, స్థానిక ఎమ్మెల్యే అండలు చూసుకుని వేలాది మంది ప్రజల సమక్షంలో ఆ కుటుంబాన్ని సూటిపోటి మాటలతో అవమానించడమే కాకుండా ఈ విషయాన్ని ప్రశ్నించిన చంద్రకళ కుమారుడు గణేష్ ను జాతరలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొబ్బరికాయల దుకాణంలో తీసుకువెళ్లి 8 మంది విచక్షణారహితంగా బండ బూతులు తిడుతూ... చంద్రకళ మౌనిక గణేష్ లపై దాడికి దిగడమే కాకుండా... తన రెండు నెలల చిన్నారి ముఖం చూసి అయినా తన భర్తను వదిలి పెట్టాలని కాళ్ళ వేళ్ళపడి తన కూతురిని శ్రీనివాస్ రెడ్డి తుకారాంరెడ్డి తదితరుల కాళ్లపై చిన్నారిని పెట్టి వేడుకుంటుండగా అదే కాలితో దయా దాక్షిణ్యం లేకుండా తన్నడం ద్వారా చికిత్స పొందుతూ రెండు నెలల చిన్నారి ప్రాణాలు వదిలిందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన తనను కలిచి వేసిందని బాధితుల నోటితో వారి మాటలు వింటుంటే కళ్ళు చెమర్చాయి అన్నారు. అహంకారంతో కొట్టిన కుమ్మెర సర్పంచ్ ఇతర ఏడుగురిపై చట్ట రిత్యా చర్యలు తీసుకొని వారిని శిక్షించకపోతే అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ లో జరుగుతున్న అరాచక పాలనపై నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో సాగుతున్నది పేరుకే ప్రజా పాలన అని... సాగుతున్నది మాత్రం అరాచక పాలన అని కేటీఆర్ దిగబట్టారు. కుమ్మెర ఘటన మాటలుకు అందని మహా విషాదమని నిందితులకు అండగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే ఇతర రాజకీయ నాయకులపై కూడా కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి పుట్ట పాక మహేంద్ర నాథ్ పుట్టిన గడ్డలు ఇంతటి దుర్మార్గం చోటుచేసుకుని సామాజిక న్యాయం పుట్టిన గడ్డపైనే ఇలాంటి కుల వివక్షతో కూడిన దుర్మార్గపు దాడి హత్య జరగడం అమానుషమన్నారు. పసికందులు చంపిన మానవ మృగాలకు శిక్ష పడాలని అందుకు అవసరమైన అన్ని సెక్షన్ లలో నిష్పక్షపాతంగా పోలీసులు కేసులు నమోదు చేసి నిందితులను అందరిని వెంటనే అరెస్టు చేసి తమ నిజాయితీని చాటుకోవాలని పోలీసులకు సూచించారు. పోలీసులు అధికార పార్టీ కి ఆ పార్టీ నాయకులకు గులాములుగా మారి పోలీసు యూనిఫారంకు గౌరవం లేకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18వ తేదీన ఘటన జరిగితే అదే రోజు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వస్తే బాధితుల దరఖాస్తులు పక్కనపెట్టి సదరు డి.ఎస్.పి అధికార పార్టీకి చెందిన కుమ్మెర సర్పంచ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చి కౌంటర్ ఫిర్యాదులు తీసుకొని బాధితులపైనే తప్పుడు కేసులు బనాయించి పోలీసులు కాంగ్రెస్ పార్టీ పట్ల తమకు ఉన్న విధేయతను చాటుకున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. 19వ తేదీ నుంచి నిరంతరాయంగా రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటనపై గణేష్ కుటుంబానికి గొంతుకోగా సమాజమంతా నిలబడి న్యాయం చేయాలని నినదీస్తుంటే పోలీసులు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు తమ పార్టీ నాయకులను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ ఘటనను సమాజానికి తెలిసే విధంగా చేసిన ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహారాజ్ కు అండగా నిలిచిన వివిధ ప్రజా సంఘాలు మహిళా సంఘాలు బీసీ సంఘాలు వివిధ రాజకీయ పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా గణేష్ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గణేష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేదాకా నిందితులపై శిక్ష పడేదాకా పోరాటాలను సాగిస్తామని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున తక్షణ సహాయంగా లక్ష రూపాయలు అందించడం జరిగిందని భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటూ ఇంటిని నిర్మించి పాలు పొంగించే కార్యక్రమానికి తానే స్వయంగా వస్తానని కేటీఆర్ సభ ముఖంగా హామీ ఇచ్చారు. దేవుడి దర్శనం కోరిన కుటుంబం పై దాడి చేయడమే కాకుండా రెండు నెలల చిన్నారిని చంపిన దుర్మార్గులు ,మానవ మృగాలకు కొమ్ముకాస్తున్న వారిని కూడా వదిలిపెట్టబోమని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. పసి గుడ్డను కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడితే కనీసం కనికరం లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరించడం నిందితులకు పోలీసులు అండగా నిలవడం బట్టి చూస్తే ఈ రాష్ట్రంలో అరాచక పాలనకు తెరలేపారని స్పష్టమవుతుందన్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో అనేకం చోటు చేసుకుంటున్నాయని వచ్చే నెల 16వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో శాసనమండలి సమావేశాలలో రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై పాలకులను గల్ల పట్టి నిలదీస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. రెండు నెలల పసిగుడ్డకు మతం కులం రాజకీయం అంటే తెలుసా... పుట్టిన తర్వాత పుట్టుకొచ్చే కులాలు మతాలపై 21వ శతాబ్దంలో కూడా ఇలాంటి అవమానియా ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఈ వ్యవస్థను చూసి తలవదించుకోవాల్సిన దుస్థితిని కాంగ్రెస్ పాలకులు తీసుకువచ్చారని ఆయన దుయ్య బట్టారు. రాష్ట్రంలో ఇలాంటి అరాచక ఘటనలకు కులాలు మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా నిలబడదామని కేటీఆర్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మరి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఎంజాయ్ యాదవ్, జైపాల్ యాదవ్, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, బీఆర్ఎస్ నాయకులు రాజారామ్ యాదవ్, చిలకమర్రి నరసింహ, బత్తుల రాజు, నిన్నపనేని నరేందర్, బైకాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో సవరించాలని డెస్క్ జర్నలిస్టుల ఆందోళన




**హైదరాబాద్, మహా :** అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 252 జీవోను రద్దుచేసి గతంలో ఇచ్చిన మాదిరిగానే జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో టీడబ్ల్యూజేఎఫ్, టీయూడబ్ల్యూజే(143), కేబుల్ నెట్వర్క్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా సంఘాల ప్రతినిధులు హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి.. డెస్క్ జర్నలిస్టులందరికీ న్యాయం జరగాలంటూ స్లోగన్స్ చేశారు. అనంతరం తెలంగాణ మీడియా అకాడమీ వరకు ర్యాలీ నిర్వహించారు. అకాడమీ ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. మీడియా అకాడమీ సెక్రటరీకి వినతి పత్రం అందజేసి తమ డిమాండ్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల సంఘం ప్రెసిడెంట్ బాదిని ఉపేందర్ మాట్లాడుతూ.. సవరణ జీవో 252 ప్రకారం అక్రిడేషన్లు జారీ చేస్తే డెస్క్ జర్నలిస్టులు అన్యాయానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేషన్లు తగ్గించడం అంటే జర్నలిస్టులకు సంక్షేమాన్ని దూరం చేయడమే అవుతుందని అన్నారు. నిరసన ర్యాలీలో ఎస్ వెంకటేష్, టి శ్రీనివాస్, రవి, డీజే ఎస్ నేతలు సత్య ప్రసాద్, రమేష్, వెంకటరమణ జర్నలిస్టులు పద్మ, సైదిరెడ్డి, వెంకటేష్, ఆర్.రమేష్, కృష్ణారావు, జనార్దన్, సదానందం, రాజు, యాదగిరి రెడ్డి, రవీందర్, నరేష్, రాజశేఖర్ గౌడ్, వెంకటేశ్వరరావు, ఉదయ్ కుమార్, విజయ్ తో పాటు కేబుల్ , డిజిటల్ మీడియా ప్రతినిధులు మందడి అరవింద్ రెడ్డి, దేవేందర్, బ్రహ్మం పలు సంఘాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జర్నలిస్టుల భేటీ

- **అక్రెడిటేషన్ జీవోను సవరించాలని వినతి**
- **సానుకూలంగా స్పందించిన మంత్రి**



**హైదరాబాద్:** జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో ఇండిపెండెంట్, డిజిటల్ మీడియా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రితో సమావేశమయ్యారు . అక్రెడిటేషన్‌కు సంబంధించిన ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)లో మార్పులు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.డిజిటల్ మీడియా విస్తరణ నేపథ్యంలో అక్రెడిటేషన్ నిబంధనలను కాలానుగుణంగా సవరించాల్సిన అవసరం ఉందని వారు మంత్రికి వివరించారు. ప్రత్యేకించి ఇండిపెండెంట్ జర్నలిస్టులు, డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫార్మ్‌లలో పని చేస్తున్న జర్నలిస్టులకు సరైన గుర్తింపు కల్పించేలా మార్గదర్శకాలను రూపుదిద్దాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి.. జర్నలిస్టుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోవాలని ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు స్వామి ముద్దం, సిద్దగౌని సుదర్శన్, మేకల కృష్ణ, ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి, ఈ.శ్రీనివాస్ రావు, ప్రభాకర్ సౌదాల, అమర్, ఓయూ శ్రీనివాస్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ అశోక్ దయ్యాల తదితరులు పాల్గొన్నారు. అక్రెడిటేషన్ జీవో సవరణకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందనే ఆశాభావాన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేశారు.



## 'బేబీ' హీరోయిన్ కోలీవుడ్ ఎంట్రీ!

వైష్ణవి చైతన్య.. యూట్యూబ్ దగ్గర మొదలైన ఆమె జర్నీ ఇప్పుడు సినిమా వరకు చేరింది. మొదట్లో అల వైకుంఠపురములో, రంగ్‌దే, టక్ జగదీశ్ వంటి సినిమాల్లో చిన్న పాత్రలు చేసింది. ఆనంద్ దేవరకొండ 'బేబీ' సినిమాతో హీరోయిన్‌గా మారి ఫస్ట్ మూవీకే మంచి మార్కులు కొట్టేసింది. ఈ ఒక్క సినిమాతోనే విశేషమైన గుర్తింపు, ప్రేమ, అవార్డులు అందుకుంది. ప్రస్తుతం ఎపిక్: ద సెమిస్టర్ మూవీ చేస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ కోలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతున్నట్లు ఓ వార్త వైరల్‌గా మారింది. జీవీ ప్రకాశ్ హీరోగా విఘ్నేశ్ కార్తీక్ ఓ సినిమా ప్లాన్ చేస్తున్నట్లు ఫిల్మీదునియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. ఇప్పటికే 'హాట్‌స్పాట్ టూ మచ్'తో సక్సెస్ అందుకున్న ఈ దర్శకుడు ఈసారి ఏం ప్లాన్ చేయబోతున్నాడని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో అతడి నెక్స్ట్ ప్రాజెక్ట్‌లో జీవీ ప్రకాశ్ హీరోగా, తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. నిజానికి అజిత్ హీరోగా నటించిన వాలిమై అనే తమిళ మూవీలో వైష్ణవి చైతన్య చిన్న రోల్ చేసింది. కానీ, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం నిజమైతే మాత్రం కోలీవుడ్‌లో కథానాయికగా ఇదే తన తొలి సినిమా కానుంది.



## జాగ్రత్త పడకపోతే ఏమీ మిగలదు!

'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే మాట చిత్ర పరిశ్రమలో బాగా వినిపిస్తుంటుంది. ప్రత్యేకించి హీరోయిన్ల విషయంలో ఈ మాటని ఇంకాస్త ఎక్కువగా వాడుతుంటారు. హీరోయిన్ తమన్నా కూడా ఇదే విషయాన్ని ఫాలో అవుతున్నారు. "నటీనటులకు దూరదృష్టి అవసరం. లేదంటే మనకంటూ చివరకు ఏమీ మిగలదు?" అని చెబుతున్నారామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడుతూ– "నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలి రోజుల్లో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నగారే చూసుకునేవారు. రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం నేర్పించడంతోపాటు మార్గనిర్దేశం చేశారు.ప్రస్తుతం నేను రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతోపాటు ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. భవిష్యత్తులో అవే నాకు ఉపయోగపడతాయి. ఇండస్ట్రీలో ప్రతి శుక్రవారం ఒకరి తలరాత మారిపోతూ ఉంటుంది.



## కాలంతో కలిసి ప్రయాణం

'వారణాసి' సినిమా గురించి దేశవ్యాప్తంగా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి రూపొందిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం జార్జియాలో షూటింగ్‌ను జరుపుకుంటున్నది. తాజాగా ఈ సినిమా కాన్సెప్ట్ గురించి చిత్ర కథానాయిక ప్రియాంక చోప్రా ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. హాలీవుడ్ చిత్రం 'ది బ్లఫ్' ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న ఆమె 'వారణాసి' గురించి మాట్లాడింది. 'ఇదొక విజువల్ వండర్. కాలంతో పాటు ప్రయాణం చేస్తూ ప్రపంచాన్ని దర్శిస్తాం. ఈ కథలోని సాహసాలు మిమ్మల్ని అబ్బురపరుస్తాయి. మొత్తంగా గొప్ప సాహస ప్రయాణమిది. ఇప్పటికే 14 నెలలు షూటింగ్ చేశాం. మరో ఆరు నెలల షూటింగ్ బ్యాలెన్స్‌గా ఉంది' అని ప్రియాంక చోప్రా తెలిపింది. ఆమె మాటలతో సినిమా కాన్సెప్ట్‌పై మరింత స్పష్టత వచ్చిందని అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమాలోని ఓ ఎపిసోడ్‌లో హీరో మహేష్‌బాబు.. శ్రీరాముడి పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రపంచవ్యాప్తంగా 'వారణాసి' ప్రేక్షకుల ముందుకురానుంది.

## విజయ్- రష్మిక పెళ్లి.. ముహూర్తం టైమ్ ఫిక్స్

టాలీవుడ్ మోస్ట్ ఫేవరేట్ జంట రష్మిక విజయ్ దేవరకొండ మరికొన్ని గంటల్లో పెళ్లి బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఇప్పటికే ఉదయ్‌పూర్‌లో ఫుల్‌గా సెలబ్రేషన్స్‌లో మునిగిపోయారు. వీరిద్దరి గ్రాండ్ వెడ్డింగ్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు పాల్గొంటున్నారు. విజయ్ రష్మిక ఈనెల 26న మూడుముళ్ల బంధంతో ఒక్కటి కాబోతున్నారు. ఆన్ స్క్రీన్‌లో ఇప్పటికే పెళ్లి పీటలెక్కిన ఈ జంట.. రియల్ లైఫ్‌లోనూ వివాహం చేసుకోబోతున్నారు. రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఈ గ్రాండ్ వెడ్డింగ్ జరగనుంది.



### ముహూర్తం ఫిక్స్..

ఫిబ్రవరి 26న అంటే గురువారం విజయ్ దేవరకొండ రష్మిక పెళ్లి జరగనుంది. ఉదయం ఏడున్నర గంటలకు బరాత్ కార్యక్రమం ఉంటుందని సన్నిహితులు తెలిపారు. రేపు ఉదయం 10.10 నిమిషాలకి తెలుగు సాంప్రదాయం ప్రకారం వివాహ ముహూర్తం ఫిక్స్ చేశారు. అంటే అదే సమయానికి రష్మిక మెడలో మూడు ముళ్లు వేయనున్నారు విజయే దేవరకొండ. ఆ తర్వాత అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు కన్నడలో కొడవ సాంప్రదాయం ప్రకారం మరోసారి వివాహ కార్యక్రమం జరగనుంది. అంటే రెండు పద్ధతుల్లో వీరి పెళ్లి వేడుక గ్రాండ్‌గా జరగనుంది. ఈ క్షణం కోసమే విజయ్ రష్మిక ఫ్యాన్స్ వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఈ పెళ్లి తర్వాత టాలీవుడ్ ప్రముఖుల కోసం మార్చి 4న హైదరాబాద్‌లో గ్రాండ్ రిసెప్షన్ జరగనుంది.

## బ్రహ్మగిరుల్లో నిధి అన్వేషణ

నాగచైతన్య నిధి అన్వేషకుడి పాత్రలో నటిస్తున్న మిథికల్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఫస్ట్‌గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇందులో నాగచైతన్య ఓ చీకటి గుహలో నిలబడి చేతిలో ఆయుధం,క్లైంబింగ్ గేర్‌తో సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాలో నాగచైత్య ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనున్నారు. బ్రహ్మగిరి పర్వతాల్లో నిధి అన్వేషణ కోసం అతను చేసే సాహసాలు, ఈ క్రమంలో ఆయనకు పరిచమయ్యే ఓ మార్మిక ప్రపంచం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుందని, ఈ సినిమా కోసం నాగచైతన్య ప్రత్యేక శిక్షణ తీసుకొని శారీరకంగా మరింత దృఢంగా తయారయ్యారని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, నిర్మాతలు: బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి, దర్శకత్వం: కార్తీక్ దండు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com